RNI-TELTEL/2017/72695

4 సెప్టెంబర్ 2023

# శుభ తెలంగాణ

సోమవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :181

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## జనాకర్షక విధానాలు

# దేశానికి చేటు

### ఆ దుష్పరిణామాల ప్రభావం పేదలపైనే..

- రాష్ట్రాలకు ఆర్థిక క్రమశిక్షణ ఉండాలని చెప్పా
- 2014కు ముందు అస్థిర ప్రభుత్వాలు
- తొమ్మిదేళ్లుగా దేశంలో రాజకీయ సుస్థిరత
- దానివల్లే అన్ని రంగాల్లో సంస్కరణలు చేశాం
- గతంలో 100 కోట్ల అన్నార్తుల భారత్
- ఇప్పుడు నైపుణ్యాలున్న 200కోట్ల చేతుల దేశం
- 2047కు అభివృద్ధి చెందిన దేశంగా ఇండియా
- జీ20 అధ్యక్షతతో వర్ధమాన దేశాలకు విశ్వాసం
- 'పీటీఐ' ఇంటర్వ్యూలో ప్రధాని నరేంద్ర మోదీ



హైదరాబాద్(శుభ తెలంగాణ): బాధ్యతారాహిత్యమైన ఆర్థిక విధానాలు, జనాకర్షక పద్ధతులు స్వల్పకాలంలో రాజకీయ ఫలితాలు ఇవ్వగలవేమో కానీ.. దీర్ఘకాలంలో దేశం తీవ్రమైన సామాజిక, ఆర్థిక మూల్యాన్ని చెల్లించవలసి వస్తుందని ప్రధాని మోదీ అన్నారు. దేశంలో వివిధ రాష్ట్రాలు అమలు చేస్తున్న ఉచితాల సంస్కృతిని.. ఆదివారం పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తీవ్రంగా విమర్శించారు. అంతర్జాతీయ రుణసంక్షోభం ప్రపంచానికి, ప్రధానంగా వర్ధమాన దేశాలకు తీవ్ర ఆందోళనకరమని పేర్కొన్నారు.

వివరాలు 2లో..


# 30 మందికి ముక్తకంఠంతో ఓకే

- కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికలో ప్రదేశ్ ఎన్నికల కమిటీ బిజీ
- ముప్పైకి పైగా నియోజకవర్గాల్లో కమిటీ ఏకాభిప్రాయం?
- సీల్డ్ కవర్‌లో సభ్యుల అభిప్రాయాలు, సూచనల సమర్పణ
- నేటి నుంచి పీఈసీ సభ్యులతో స్క్రీనింగ్ కమిటీ సమావేశాలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): రానున్న ఎన్నికలకు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను కాంగ్రెస్ ముమ్మరం చేసింది. పార్టీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తూ 119 నియోజ కవర్గాలకుగాను దాఖలైన 1006 దరఖాస్తుల వడపోత ప్రక్రియను చేపట్టింది. ఇందులో భాగంగా ఆదివారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ప్రదేశ్ ఎన్నికల కమిటీ సమావేశమైంది. నియోజకవర్గాలవారీగా దరఖాస్తులను పరిశీలించిన కమిటీ సభ్యులు.. 30కి పైగా నియోజకవర్గాల్లో ఒకే పేరుపై ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఏకాభిప్రాయానికి వచ్చినవాటిలో సిటింగ్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ ముఖ్యనాయకుల పేర్లే ఉన్నట్లు సమాచారం. అయితే గత సంప్రదాయానికి భిన్నంగా తమ ప్రాధాన్యాలు, వాటికి కారణాలు, సూచనలను ప్రతి సభ్యుడూ సీల్డ్ కవర్లో సమర్పించారు. కమిటీ సమావేశం ప్రారంభం కాగానే.. అందులోని 30 మంది సభ్యులకూ నియోజకవర్గాల వారీగా 1006 మంది ఆశావహులు, పార్టీకి వారు చేసిన సేవలు, వారి రాజకీయ, సామాజిక నేపథ్యం తదితర వివరాలను పంపిణీ చేశారు. ఆ వివరాల ఆధారంగా ప్రతి నియోజకవర్గంలోనూ ప్రతి సభ్యుడూ తొలి, మలి, మూడు.. కొన్ని సందర్భాల్లో నాలుగు.. ఐదో ప్రాధాన్యాలు నిర్ణయించినట్లు తెలిసింది. ఆయా ఆశావహులకు ఆయా ప్రాధాన్యాలు ఎందుకు నిర్ణయించినదీ వివరణ, తగు సూచనలూ పేర్కొన్నారు.

వివరాలు 2లో..



## ప్రేమోన్మాది దాడిలో గాయపడిన సంఘవి పరిస్థితి విషమం

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఎల్ బీనగర్ లో ఆగస్టు 3న ఓ ప్రేమోన్మాది పెళ్లికి నిరాకరిస్తోందనే కారణంతో ప్రియురాలు, ఆమె తమ్ముడిపై కత్తితో దాడికి పాల్పడిన విషయం విదితమే. ఈ దాడిలో తమ్ముడు పృథ్వీ అక్కడికక్కడే మృతి చెందగా, సంఘవి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతోంది. నగరంలోని ఎల్ బీనగర్ ప్రాంతంలో సంఘవి, ఆమె సోదరుడు పృథ్వీ నివసిస్తున్నారు. ఓ యువకుడు ఇంట్లోకి చొరబడి వారిపై దాడికి పాల్పడ్డాడు. అతను

వివరాలు 2లో..

## అప్పుల బాధతో.. తెలంగాణలో నలుగురు రైతులు ఆత్మహత్య



వివరాలు 2లో..

పంట నష్టపోయి అప్పులపాలై రాష్ట్రవ్యాప్తంగా ఆది వారం నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. పత్తి, వరి పంట దెబ్బతిని కరీంనగర్ జిల్లాలో వేల్పుల కుమార్(34), పంట పెట్టుబడికి ఆరు లక్షలు అప్పు కావడంతో భూపాలపల్లి జిల్లాలో యువరైతు అశోక్ (35) పురుగుల మందు తాగారు. రుణమాఫీ లిస్ట్‌లో పేరు లేకపోవడంతో మహబూబ్‌నగర్ జిల్లా బలీదుపల్లికి చెందిన శ్రీను (51) కలుపుమందు తాగాడు. పత్తి వేసి అప్పుల పాలై అశ్వారావుపేట మండలం వద్దే రంగాపురం రైతు దేరంగుల సింగరాజు (25) ప్రాణాలు తీసుకున్నాడు. రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో రైతన్నల బలవన్మరణం

# దంచికొట్టిన వానలు..

## పిడుగులు పడి ఇద్దరు మృతి

- పొంగిపొర్లిన వాగులు.. నేలకొరిగిన మక్క చేన్లు
- పిడుగులు పడి ఇద్దరు మృతి
- కడెం ప్రాజెక్టులోకి భారీ వరద.. మూడు గేట్లు ఓపెన్



హైదరాబాద్(శుభ తెలంగాణ):రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఆదివారం భారీ వర్షాలు కురిశాయి. ఆసిఫాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, నిర్మల్, మంచిర్యాల, జయశంకర్?భూపాలపల్లి, కామారెడ్డి, ములుగు జిల్లాల్లో వానలు దంచికొట్టాయి. పలుచోట్ల

వివరాలు 2లో..

ముందస్తు ఎన్నికలకు వెళ్లే ఆలోచన ఏదీ కేంద్రానికి లేదు. ఒకే దేశం-ఒకే ఎన్నికపై ఏర్పాటు చేసిన కమిటీలో లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేత అధిర్ రంజన్ చౌధరి కూడా ఉండాలన్నదే మా అభిమతం. ఈ కమిటీలో ప్రతిపక్షాలకు కూడా చోటు కల్పించడం మోదీ ప్రభుత్వ విశాల హృదయానికి నిదర్శనం. - అనురాగ్ ఠాకూర్

# ఆ ఆలోచనే లేదు




- కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను వాయిదా వేసి
- సార్వత్రిక ఎన్నికలతో నిర్వహించే యోచనా లేదు
- ఒకే దేశం-ఒకే ఎన్నికపై ఆరు నెలల్లో నివేదిక!
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు భారీ ప్రణాళిక
- కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ కీలక వ్యాఖ్యలు

వివరాలు 2లో..

న్యూఢిల్లీ, (శుభ తెలంగాణ):: ఒకే దేశం-ఒకే ఎన్నికపై కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ఆరు నెలల్లో తన నివేదికను సమర్పించనుంది. ఆ తర్వాత కమిటీ సిఫారసులను అమలు చేయడంపై కేంద్రం నిర్ణయం తీసుకుంటుంది. ఆదివారం ఢిల్లీలో ఓ జాతీయ మీడియా సంస్థతో మాట్లాడిన కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ సైతం పరోక్షంగా ఇదే విషయాన్ని నిర్ధారించారు. ముందస్తు ఎన్నికలకు వెళ్లే ఆలోచన ఏదీ కేంద్రానికి లేదని ఆయన స్పష్టం చేశారు. లోక్‌సభకు ముందస్తు ఎన్నికలు నిర్వహించాలని కేంద్రం భావిస్తోందంటూ వస్తున్న వార్తలను ఖండించారు. ఇలాంటి వార్తలన్నీ మీడియా ఊహాగానాలేనని కొట్టిపారేశారు. ప్రధాని మోదీ

## సనాతన ధర్మాన్ని

# నిర్మూలించాలి



- అది సామాజిక న్యాయానికి వ్యతిరేకం
- మలేరియా, డెంగీ, కరోనాలాంటిదే
- తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్
- భగ్గుమన్న బీజేపీ, హిందూసంస్థలు
- హిందూయిజంపై 'ఇండియా'కు ద్వేషం
- భారతీయ వారసత్వంపైనే దాడి: అమిత్‌షా
- హిందూ వ్యతిరేకతే విపక్షాల వ్యూహం
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా విమర్శ
- ఢిల్లీ పోలీసులకు లాయర్ జిందాల్ ఫిర్యాదు

హైదరాబాద్(శుభ తెలంగాణ): సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ (కుమారుడు, ఆ రాష్ట్ర యువ జన సంక్షేమం, క్రీడాభివృద్ధి శాఖ మంత్రి, డీఎంకే యువజన విభాగం అధ్యక్షుడు ఉదయనిధి స్టాలిన్ పిలుపిచ్చారు. సనాతన ధర్మం మలేరియా, డెంగీ, కరోనా లాంటిదని.. దోమలను, వైర్‌సను నిర్మూలించినట్లే దానినీ సంపూర్ణంగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ఆయన

వివరాలు 2లో..

## ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

### స్వల్ప జ్వరంతోనే

కాంగ్రెస్ వర్గాల వెల్లడి



హైదరాబాద్(శుభ తెలంగాణ):కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ శనివారం సాయంత్రం ఢిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో చేరారు. స్వల్పంగా జ్వరం వంటి లక్షణాలు ఉండటంతో ముందు జాగ్రత్తగా ఆమెను ఆస్పత్రికి తరలించినట్లు పార్టీ

వివరాలు 2లో..

### షర్మిల తెలంగాణ కోడలైతే..

# నేను తెలంగాణ ఆడ బిడ్డను



హైదరాబాద్(శుభ తెలంగాణ): వైఎస్ షర్మిలపై కాంగ్రెస్ సీనియర్ నేత రేణుకా చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కోడలని షర్మిలకు ఇప్పుడు గుర్తొచ్చిందా అంటూ ప్రశ్నించారు. షర్మిల తెలంగాణ కోడలైతే..తాను తెలంగాణ ఆడబిడ్డనన్నారు. షర్మిల ఏదైనా అడగొచ్చు.. ట్యాక్స్ ఏమీ లేదు కదా..కానీ ఏదన్నా అడగడానికి అర్హత ఉండాలన్నారు. పార్టీ విలీనంపై షర్మిల, రాహుల్, సోనియాను కలిసారంతే.. కానీ వాళ్లు ఇంకా ఏం చెప్పలేదన్నారు. షర్మిల తెలంగాణలో పోటీచేసే విషయంలో అధిష్టానం ఎలాంటి

వివరాలు 2లో..

# 30 మందికి ముక్తకంఠంతో ఓకే

- మొదటి పేజీ తరువాయి

30కి పైగా నియోజకవర్గాలకు సంబంధించి తొలి ప్రాధాన్యం నమోదులో మెజారిటీ సభ్యులు ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. స్క్రీనింగ్ కమిటీ సంప్రదింపులు జరిపి.. ఏకాభిప్రాయం వచ్చిన అభ్యర్థులతో ఈ నెల ఒకటి, లేదా రెండో వారంలో తొలి జాబితా విడుదల చేసే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. మెజారిటీ సభ్యులు ఏకాభిప్రాయం వెలిబుచ్చిన అభ్యర్థుల్లో సిటింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, పార్టీ ముఖ్యనాయకులు ఉన్నట్లు చెబుతున్నారు. ఉదాహరణకు.. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి జానారెడ్డి దరఖాస్తు చేసుకోలేదు. అయితే ఆ నియోజకవర్గం నుంచి జానారెడ్డి అభ్యర్థి అయితేనే బాగుంటుందంటూ మెజారిటీ సభ్యులు అభిప్రాయాన్ని నమోదు చేసినట్లు తెలుస్తోంది. ప్రదేశ్ ఎన్నికల కమిటీ వడపోతలోనే నియోజకవర్గానికి ఒకటి నుంచి నాలుగు వరకు పేర్లు రేసులో మిగలనున్నాయి.

**ేటి నుంచి స్క్రీనింగ్ కమిటీ కసరత్తు**

మరళీధరన్ చైర్మన్‌గా, జిగ్నేష్ మేవానీ, సిద్దిఖీ సభ్యులుగా ఏర్పాటైన స్క్రీనింగ్ కమిటీ.. సోమవారం నుంచి మూడు రోజుల పాటు ప్రదేశ్ ఎన్నికల కమిటీ సభ్యులతో ముఖాముఖి సమావేశం కానున్నారు. సీల్డ్ కవర్‌లో ఆయా సభ్యులు ఇచ్చిన ప్రాధాన్యాలు, సూచనలు ఆధారంగా వారు చర్చలు జరుపుతారు. అలాగే ఈ నెల 5న డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎంపీలు, మాజీ మంత్రులతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ స్క్రీనింగ్ కమిటీలో ఎక్స్ అఫీషియో సభ్యులుగా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టివిక్రమార్క, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉన్న సంగతి తెలిసిందే. స్క్రీనింగ్ కమిటీ సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యులు 6న సమావేశమై.. కమిటీ సభ్యులు సేకరించిన అభిప్రాయాలు, సర్వేలు, సామాజిక సమీకరణల ఆధారంగా అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయనున్నారు. ఈ కసరత్తులోనే ఏకాభిప్రాయం వచ్చిన పేర్లతో తొలి జాబితాను రూపొందించి.. ఆమోదం కోసం ఏఐసీసీ ఎన్నికల కమిటీకి పంపనున్నట్లు ప్రచారం జరుగుతోంది.

**ఏకాభిప్రాయం వీరికే**

విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం ఏకాభిప్రాయం వచ్చిన పేర్లు.. రేవంత్‌రెడ్డి (కొడంగల్), భట్టివిక్రమార్క (మధిర), ఉత్తమ్‌కుమార్ రెడ్డి (హుజూర్‌నగర్), కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి (నల్లగొండ), జగ్గారెడ్డి (సంగారెడ్డి), శ్రీధర్‌బాబు (మంథని), సీతక్క (ములుగు), పొదెం వీరయ్య (భద్రాచలం), జీవన్‌రెడ్డి (జగిత్యాల), కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు (మంచిర్యాల), సుదర్శన్ రెడ్డి (బోధన్), షబ్బీర్ అలీ (కామారెడ్డి), ఆది శ్రీనివాస్ (వేములవాడ), దామోదర్ రాజనర్సింహ (ఆందోల్), ఎ.చంద్రశేఖర్ (జహీరాబాద్), మల్‌రెడ్డి రంగారెడ్డి (ఇబ్రహీంపట్నం), రామ్మోహన్ రెడ్డి (పరిగి), గడ్డం ప్రసాద్‌కుమార్ (వికారాబాద్), ఫిరోజ్‌ఖాన్ (నాంపల్లి), సంపత్‌కుమార్ (ఆలంపూర్), వంశీచంద్ రెడ్డి (కల్వకుర్తి), జూపల్లి కృష్ణారావు (కొల్లాపూర్), పద్మావతి రెడ్డి (కోదాడ), దొంతి మాధవరెడ్డి (నర్సంపేట్), కొండా సురేఖ (వరంగల్ ఈస్ట్), గండ్ర సత్యనారాయణరావు (భూపాలపల్లి)

# జనాకర్షక విధానాలు దేశానికి చేటు

ఆర్థిక క్రమశిక్షణ విషయంలో జాగరూకతతో వ్యవహరించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు తాను విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల జాతీయ సదస్సులోనూ ఇతర సమావేశాల్లోనూ బాధ్యతారహిత ఆర్థిక విధానాలపై జనాకర్షక పద్ధతులపై తాను హెచ్చరించినట్లు ఆయన గుర్తుచేశారు. జనాకర్షక చర్యలపై ఆధారపడి చేసే రాజకీయాల దుష్పరిణామాలను అత్యధికంగా నిరుపేదలు, అణగారిన వర్గాలే భరించాల్సి వస్తుందని మోదీ ఆందోళన వెలిబుచ్చారు. గత తొమ్మిది సంవత్సరాలుగా దేశంలో రాజకీయ సుస్థిరత ఏర్పడినందువల్ల ఆర్థిక, బ్యాంకింగ్, విద్యా రంగాలలో అనేక సంస్కరణలు చేపట్టగలిగామని.. తద్వారా అభివృద్ధి సహజంగా జరిగిందని వివరించారు.

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశాలలో ఒకటిగా భారత్ నిలుస్తుందని, పేదరికంపై త్వరలో విజయం సాధించగలుగుతామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే.. 2047 నాటికి మన జాతీయ జీవనంలో అవినీతి, కులతత్వం, మతతత్వం.. ఈ మూడింటినీ నిర్మూలించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. భారతదేశం పట్ల ప్రపంచ దృక్పథం మారిపోతూ వస్తోందన్న ప్రధాని.. ఒకప్పుడు మనదేశాన్ని 100 కోట్లమంది అన్నార్తుల దేశంగా పరిగణించేవారని ఇప్పుడు 100 కోట్ల ఆకాంక్షాపరుల దేశంగా, నైపుణ్యం కలిగిన 200 కోట్ల చేతులున్న శక్తిగా భావిస్తున్నారని అన్నారు. వచ్చే వెయ్యి సంత్సరాలవరకూ గుర్తించుకోదగిన పునాదిని వేసే అద్భుత అవకాశం భారత దేశానికి ఉన్నదని చెప్పారు. భారత దేశం ఒకప్పుడు అతిపెద్ద మార్కెట్‌గా మాత్రమే గుర్తింపు పొందేదని.. ఇవాళ ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లకు భారతదేశమే పరిష్కారాలను సూచిస్తున్నదని ఆయన వ్యాఖ్యానించారు.

**భారత్.. మార్గదర్శకం..**

జీ20 దేశాలకు భారతదేశం అధ్యక్షత వహించడం మూడో ప్రపంచ దేశాలలో విశ్వాసాన్ని పురికొల్పిందని, రానున్న రోజుల్లో ఈ దేశాలు ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని మోదీ చెప్పారు. అత్యంత వెనుకబడిన వర్గాల ప్రజల సమస్యలను భారత దేశం పరిష్కరిస్తున్న తీరు ప్రపంచదేశాలకు మార్గదర్శకంగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు. జీ20 అధ్యక్ష దేశంగా 'వసుధైక కుటుంబం' అని భారత్ ఇచ్చిన నినాదం కేవలం నినాదం కాదని.. అది మన సంస్కృతి మూలాల నుంచి గ్రహించిన సమగ్ర తాత్విక విధానం అని అన్నారు. జీ20 సమావేశాలను కశ్మీర్, అరుణాచల్‌ప్రదేశ్‌లో పెట్టడంపై పొరుగు దేశాలు అభ్యంతరం చెబుతున్నాయి కదా అని ప్రశ్నించగా.. పీటీఐ లాంటి వార్తా సంస్థ ఈ ప్రశ్న అడగడం తనను ఆశ్చర్యానికి గురిచేస్తోందని మోదీ వ్యాఖ్యానించారు. నిజానికి ఆయా ప్రాంతాల్లో జీ20 సమావేశాలు పెట్టకపోతే.. ఎందుకు పెట్టలేదని ప్రశ్నించాలని సూచించారు. 'అందరితో కలిసి.. అందరి అభివృద్ధి (సబ్‌కా సా?థ్ సబ్ కా వికాస్)' అనే భారత విధానం.. ప్రపంచ దేశాలకు సంక్షేమ కార్యక్రమాల విషయంలో మార్గదర్శకంగా మారిందని తెలిపారు. జీడీపీ కేంద్రీకృత వైఖరి కాకుండా మానవ కేంద్రీకృత విధానాల ద్వారానే సమస్యలను పరిష్కరించగలమని ప్రధాని స్పష్టం చేశారు. భారతదేశం అనుసరిస్తున్న మానవ కేంద్రీకృత విధానాలను ప్రపంచం గమనిస్తోందని.. సంక్షోభ సమయాల్లో కూడా ఈ విధానం అద్భుతంగా పనిచేస్తుందనే విషయాన్ని అవి గుర్తించాయని వివరించారు.

**ఈవీ విప్లవంలో భారత్ కీలక పాత్ర**

కరోనా మహమ్మారి విరుచుకుపడ్డ సమయంలో భారతదేశం అనుసరించిన విధానాన్ని, వ్యాక్సిన్లను అభివృద్ధి చేసి, ప్రపంచంలోనే అతి పెద్ద వ్యాక్సిన్ డ్రైవ్ నిర్వహించిన వైనాన్ని.. మందులను, టీకాలను 150 దేశాలకు సరఫరా చేయడాన్ని.. ప్రపంచదేశాలు గుర్తించి, ప్రశంసించాయని గుర్తుచేశారు. అలాగే.. భారతదేశం వాతావరణ కేంద్రీకృత చర్యలు కూడా చేపడుతోందని, మనదేశ సౌర శక్తి వినియోగ సామర్థ్యం కొన్నేళ్లలోనే 20 రెట్లు పెరిగిందని.. పవనశక్తి విషయంలో భారత్ ప్రపంచంలోనే తొలి నాలుగు అగ్రదేశాల్లో ఒకటని గుర్తుచేశారు. విద్యుత్తు వాహనాల విప్లవంలో భారత్ కీలకపాత్ర పోషిస్తోందన్నారు. జీ20 సభ్యదేశాలన్నింటిలోకీ.. పర్యావరణ లక్ష్యాలను నిర్ణీత తేదీ కన్నా తొమ్మిదేళ్లకు ముందే సాధించిన తొలి దేశాల్లో భారత్ ఒకటని పేర్కొన్నారు. అంతర్జాతీయ సౌరశక్తి కూటమిలో ఇప్పటికే 100కుపైగా దేశాలు చేరాయన్న మోదీ.. పర్యావరణంపై ప్రభావాన్ని తగ్గించేందుకు బయోఫ్యూయెల్ కూటమి మరొక ముందడుగు అని పేర్కొన్నారు.

# ఆ ఆలోచనే లేదు

- మొదటి పేజీ తరువాయి

పదవీ కాలంలో చివరి రోజు వరకూ దేశానికి సేవ చేయాలనుకుంటున్నారని తెలిపారు. అలాగే త్వరలో కొన్ని రాష్ట్రాలకు జరగాల్సిన అసెంబ్లీ ఎన్నికలను వాయిదా వేసి, సార్వత్రిక ఎన్నికలతో పాటు నిర్వహించే యోచన కూడా లేదన్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నికపై ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసిందని, దీనికి సంబంధించి తుది నిబంధనలు ఖరారు చేసేముందు కమిటీ అన్ని పక్షాలతో విస్తృతంగా చర్చలు జరుపుతుందని వివరించారు.

దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి ఏర్పాటు చేసిన ఎనిమిది మంది సభ్యుల ఉన్నత స్థాయి కమిటీలో లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేత అధిర్ రంజన్ చౌధరి (%ూాఎస్ప్రఅతీ ౫ఖఅయిఖఅ జష్ఠుబఎస్ఠుతీఎ%)కూడా ఉండాలన్నదే తమ అభిమతమని చెప్పారు. ఈ కమిటీలో ప్రతిపక్షాలకు కూడా చోటు కల్పించడం మోదీ ప్రభుత్వ విశాల హృదయానికి నిదర్శనమని అనురాగ్ చెప్పుకొచ్చారు. ఈ నెల 18 నుంచి 22 వరకూ పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నిర్వహణకు ప్రభుత్వం సన్నద్ధం కావడంపై విమర్శలు చేయడం తగదన్నారు. ఈ సమావేశాల కోసం కేంద్రం భారీ ప్రణాళికలు సిద్ధం చేసిందని తెలిపారు. అయితే సమావేశాల అజెండాను మాత్రం ఆయన వెల్లడించలేదు. ఈ అజెండాను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి తగిన సమయంలో వివరిస్తారని ఠాకూర్ పేర్కొన్నారు.

**'జమిలీ'పై సన్నాహక భేటీ**

లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ, స్థానిక సంస్థలకు జమిలీ ఎన్నికలు నిర్వహించే అంశంపై పరిశీలన జరిపి సిఫారసులు చేసేందుకు కేంద్రం నియమించిన కమిటీకి నేతృత్వం వహిస్తున్న మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో న్యాయశాఖ ఉన్నతాధికారులు ఆదివారం సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. 8 మందితో కేంద్రం ఈ కమిటీని శనివారం నోటిఫై చేసిన సంగతి తెలిసిందే. కేంద్ర న్యాయశాఖ కార్యదర్శి నితేన్ చంద్ర, శాసన వ్యవహారాల కార్యదర్శి రీటా వశిష్ఠ తదితరులు మధ్యాహ్నం కోవింద్‌ను కలసి కమిటీ ఎజెండా గురించి వివరించారు. కమిటీ ముందుకు ఎలా వెళ్లాలన్న దానిపై చర్చించారు. నితేన్ చంద్ర కోవింద్ నేతృత్వంలోని కమిటీకి కార్యదర్శిగా కూడా వ్యవహరిస్తున్నారు.

**అధ్యక్ష పాలన కోసమే జమిలి: స్టాలిన్**

దేశంలో అధ్యక్ష పాలనను తెచ్చేందుకే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 'ఒకే దేశం ఒకే ఎన్నిక' పేరుతో జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు కుట్ర పన్నుతోందని డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ధ్వజమెత్తారు. జమిలి ఎన్నికల విధాన పరిశీలనకు మాజీ రాష్ట్రపతి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయడం విడ్డూరంగా వుందన్నారు. మాజీ రాష్ట్రపతులు మళ్ళీ రాజకీయ ప్రవేశం చేయకూడదని, రాజకీయ సంబంధిత వ్యవహారాల్లో పాల్గొనకూడదన్న సంప్రదాయాన్ని కూడా బేఖాతరు చేశారన్నారు. తాము చెప్పినదానికి మారుమాట్లాడకుండా తలూపుతారన్న నమ్మకంతోనే బీజేపీ ఆయన్ని ఈ కమిటీకి చైర్మన్‌గా పెట్టిందన్నారు. జమిలి ఎన్నికల ప్రత్యేక చట్టం అమలులోకి వస్తే డీఎంకే సహా ఏ పార్టీ దేశంలో మనుగడ సాగించలేదన్నారు. దేశమంతటా 'ఒన్ మేన్ షో'గా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

## ప్రేమోన్మాది దాడిలో గాయపడిన సంఘవి పరిస్థితి విషమం

- మొదటి పేజీ తరువాయి

సంఘవి ప్రియుడని, పెళ్లి కి ఒప్పుకోకపోవడంతోనే ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. పోలీసులు నిందితుడిని పట్టుకుని స్టేషన్ కి తరలించారు. కొంతకాలంగా శివకుమార్, సంఘవి ప్రేమించుకుంటున్నారని, పెళ్లి గురించి మాట్లాడేందుకు వచ్చాడు. పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి తెచ్చాడని.. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఆగ్రహించిన శివకుమార్ వెంట తీసుకువచ్చిన కత్తితో దాడికి పాల్పడ్డాడు. పృథ్వి వారిని ఆపడానికి ప్రయత్నించగా ఇద్దరిపై దాడికి తెగబడ్డాడు.

## షర్మిల తెలంగాణ కోడలైతే.. నేను తెలంగాణ ఆడ బిడ్డను

- మొదటి పేజీ తరువాయి

నిర్ణయం తీసుకోలేదన్నారు. కాంగ్రెస్ లో చేరికకు షర్మిల ఒక్కరే ఉన్నారా ఎవరైనా ఉన్నారా అని సెటైర్ వేశారు. షర్మిల ముందు అమరావతి రైతుల గురించి మాట్లాడాలన్నారు. వైఎస్సార్ టీపీ విలీనంపై ఇటీవల వైఎస్ షర్మిల ఢిల్లీలో రాహుల్ గాంధీ, సోనియా గాంధీతో భేటీ అయ్యారు. అయితే విలీనాన్ని ఇప్పటికే కాంగ్రెస్ నుంచి ఓ వర్గం వ్యతిరేకిస్తుండగా మరో వర్గం స్వాగతిస్తుంది. ఈ క్రమంలో రేణుకా చౌదరి వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. మరో వైపు పాలేరు నుంచి షర్మిల పోటీ చేస్తారనే ప్రచారం కూడా జరుగుతోంది. ఇప్పటికే పాలేరు నుంచి మాజీ మంత్రి తుమ్మలనాగేశ్వర్ రావు,మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్? రెడ్డి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారు.

# సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి

- మొదటి పేజీ తరువాయి

మాటలపై బీజేపీ అగ్ర నేతలు మండిపడగా.. కాంగ్రెస్ ఎంపీ కార్తి చిదంబరం సమర్థించారు. శనివారం రాత్రి చెన్నైలోని కామరాజర్ అరంగంలో తమిళ అభ్యుదయ రచయితల సంఘం, ద్రవిడ కళగం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన 'సనాతన ధర్మ నిర్మూలనా మహానాడు'లో పాల్గొన్న ఉదయనిధి మాట్లాడారు. 'కొన్నింటిని మనం పూర్తిగా నిర్మూలించాల్సిందే. దోమలు, డెంగీ, మలేరియా, కరోనాను మనం వ్యతిరేకించకూడదు. వాటిని సమూలంగా నిర్మూలించాలి. ఆ కోవలోనే సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడం కంటే నిర్మూలించడమే మన ప్రధాన కర్తవ్యం. సనాతనం అనే పదమే సంస్కృతం నుంచి వచ్చింది. అది సమానత్వానికి, సామాజిక న్యాయానికి వ్యతిరేకం. సనాతనం అంటే స్థిరమైనది లేదా మార్చడానికి వీలులేనిది అని అర్థం. అన్నింటిలోనూ మార్పు ఉంటుంది. ఏవీ స్థిరమైనవి కావు' అని ఉదయనిధి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి తన 'నెంజుక్కునీది' పుస్తకంలో బాల్యంలో తనకు ఎదురైన సనాతన ధర్మం అనుభవాలను వివరించారని తెలిపారు.

**హిందూయిజాన్ని 'ఇండియా' ద్వేషిస్తోంది**

సనాతన ధర్మాన్ని నిర్మూలించాలన్న ఉదయనిధి వ్యాఖ్యలపై బీజేపీ విరుచుకుపడింది. విపక్ష 'ఇండియా' కూటమి హిందూయిజాన్ని ద్వేషిస్తోందనడానికి ఆయన మాటలే నిదర్శనమని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ధ్వజమెత్తారు. ఆదివారం రాజస్థాన్‌లోని దుంగార్‌పూర్‌లో బీజేపీ పరివర్తన్ ర్యాలీలో ఆయన మాట్లాడారు. 'ఉదయనిధి వ్యాఖ్యలు భారతీయ వారసత్వంపైనే దాడి. ఇండియా కూటమి ఓటుబ్యాంకు రాజకీయాలు, బుజ్జగింపు ఎత్తుగడల్లో ఇది భాగం. ఓటుబ్యాంకు కోసం కాంగ్రెస్, డీఎంకే అగ్ర నేతల కుమారులు సనాతన ధర్మాన్ని అంతం చేయాలని మాట్లాడుతున్నారు. లష్కరే తోయిబా కంటే హిందూ సంస్థలు అతి ప్రమాదకరమైనవని రాహుల్‌గాంధీ 2010లో అన్నారు. అప్పటి హోం మంత్రి (సుశీల్‌కుమార్ షిండే) దేశంలో హిందూ ఉగ్రవాదం ఉందని చెప్పారు. మోదీ గెలిస్తే సనాతనం గెలిచినట్లేనని కాంగ్రెస్ అంటోంది. ఇవన్నీ చూస్తుంటే సనాతన ధర్మానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి పార్టీలు వ్యవహరిస్తున్నాయని స్పష్టమైపోతోంది' అని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో హిందూ వ్యతిరేకతే మీ వ్యూహమా అని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా విపక్షాలను ప్రశ్నించారు. దేశంలో 80 శాతం మంది సనాతన ధర్మాన్ని అవలంబిస్తున్నారని.. వీరందరినీ నిర్మూలించాలంటే కాంగ్రెస్ మౌనం పాటించడం నరమేధానికి మద్దతివ్వడమేనని బీజేపీ ఐటీ విభాగం అధిపతి అమిత్ మాలవీయ అన్నారు.

**కార్తి చిదంబరం మద్దతు**

ఉదయనిధి వ్యాఖ్యలను కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం కుమారుడు, ఎంపీ కార్తి చిదంబరం సమర్థించారు. కులం దేశానికి శాపమని వ్యాఖ్యానించారు. జాతి నిర్మూలనకు ఉదయనిధి పిలుపునిచ్చారంటూ బీజేపీ నేతలు చేస్తున్న విమర్శల్లో అర్థం లేదన్నారు.

## ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

- మొదటి పేజీ తరువాయి

వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం సోనియా పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు సమాచారం. ఛత్తీసగఢ్ ప్రభుత్వ సమావేశంలో పాల్గొనేందుకు రాయ్‌పూర్ వెళ్లిన రాహుల్ గాంధీ, అక్కడి నుంచి రాగానే ఆస్పత్రికి చేరుకున్నారని పార్టీ నేతలు వెల్లడించారు. కాగా.. ఈ ఏడాది ఈ ఆస్పత్రిలో సోనియా చేరడం ఇది మూడోసారి.

## అప్పుల బాధతో.. తెలంగాణలో నలుగురు రైతులు ఆత్మహత్య

అశ్వారావుపేట, : అప్పుల బాధతో రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో నలుగురు రైతులు ఆదివారం సూసైడ్? చేసుకున్నారు. అశ్వారావుపేట మండలం వద్దే రంగాపురం గ్రామానికి చెందిన దేరంగుల సింగరాజు (25) 8 ఎకరాల భూమిని గత మూడు సంవత్సరాలుగా కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. వ్యవసాయంలో పంట దిగుబడి రాక అప్పుల ఊబిలో కూరుకుపోయాడు. అయినా ఈ ఏడాది పత్తి పంటను వేశాడు. పెట్టుబడి కోసం ఎవరిని అడిగినా ఇవ్వకపోవడంతో మానసిక ఒత్తిడికి లోనయ్యాడు. ఈ నేపథ్యంలోనే ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

**పురుగుల మందుతాగి యువరైతు..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండ లంలో యువరైతు అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గరిమిళ్ళపల్లి గ్రామ శివారులోని కలికోటపల్లికి చెందిన యువరైతు కొలాని అశోక్ (35) గత మూడు ఏండ్లుగా తనకున్న ఎకరం భూమితో పాటు మరో ఏడు ఎకరాలు కౌలుకు తీసుకొన్నాడు. వరి, పత్తి, వేరుశనగ పంటలు సాగు చేస్తున్నాడు. ఈ పంటల పెట్టుబడికి, కౌలు కోసం దాదాపుగా రూ.6 లక్షల వరకు అప్పులు చేశాడు. పంటలు సరిగ్గా పండకపోవడంతో తెచ్చిన అప్పులు పెరిగిపోయాయి. మనస్తాపంతో అశోక్? పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు చిట్యాల సివిల్ హాస్పిటల్?కు తీసుకొచ్చారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు తరలించగా శనివారం అర్ధరాత్రి చనిపోయాడు.

**వడగండ్ల వానకు పంటనష్టంతో..**

కరీంనగర్? జిల్లా రామడుగు మండలంలోని దేశ్?రాజుపల్లి గ్రామానికి చెందిన వేల్పుల కుమార్?(34) అప్పుల బాధ భరించలేక పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుమార్? తనకు ఉన్న రెండు ఎకరాల భూమితో పాటు మరో నాలుగు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వరి, పత్తి పంట సాగు చేశాడు. ఈ యాసంగిలో వడగండ్ల వానకు పంట నష్టంతో ఆర్థికంగా నష్టపోయాడు. రెండు సంవత్సరాల క్రితం అప్పులు చేసి ఇంటి నిర్మాణం చేపట్టడంతో రూ.7లక్షల వరకు అప్పులు అయ్యాయి. వర్షాకాలంలో కూడా కురిసిన వర్షాలకు పంట కొట్టుకపోయి నష్టం జరిగింది. అప్పులు ఎలా తీర్చాలని బాధపడుతూ ఈ నెల 1వ తేదీ శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో కుమార్? పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన అతని భార్య, కుటుంబ సభ్యుల సహాయంతో 108 అంబులెన్స్?లో కరీంనగర్? ప్రభుత్వ హాస్పిటల్?కు తరలించారు. ఆదివారం ఉదయం చికిత్స పొందుతూ కుమార్? చనిపోయాడు.

**రుణమాఫీ లిస్ట్‌లో పేరు లేకపోవడంతో..**

మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం బలీదుపల్లి గ్రామానికి చెందిన శ్రీను(51) అనే రైతు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ లిస్ట్?లో పేరు లేకపోవడంతో బ్యాంకులో రూ.80 వేల అప్పు అలాగే ఉంది. గత ఏడాది అప్పు చేసి రెండు ఎద్దులు తెచ్చుకోగా అవి చనిపోయాయి. ఈ ఖరీఫ్?లో మూడెకరాల్లో వరి, పత్తి సాగు చేయగా వర్షం లేక పంటలు ఎండిపోయాయి. పంటల సాగు కోసం రూ.3లక్షల పెట్టుబడి పెట్టాడు. ఇలా రూ.6 లక్షలకు పైగా అప్పులు కావడంతో మనస్తాపం చెంది ఈ నెల 1న ఇంట్లో కలుపుమందు తాగాడు. గమనించిన భార్య, కొడుకు జిల్లా ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఆదివారం చనిపోయాడు. శ్రీను కుటుంబాన్ని మంత్రి నిరంజన్?రెడ్డి పరామర్శించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## దంచికొట్టిన వానలు.. పిడుగులు పడి ఇద్దరు మృతి

- మొదటి పేజీ తరువాయి

వాగులు పొంగిపొర్లి రాకపోకలు నిలిచిపోయాయి. పలు పట్టణాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కొన్నిచోట్ల చెట్లు విరిగిపడగా, విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. అత్యధికంగా కరీంనగర్ జిల్లా ఆసిఫ్ నగర్?లో 12.1 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా.. సిరిసిల్లలోని పెద్దలింగాపురంలో 12, పెద్దపల్లిలోని కునుకులలో 11.5, సుగ్లంపల్లిలో 10.5, ఇల్లంతకుంటలో 10.2, కూనారంలో 10, కల్వచర్లలో 9.5, మంచిర్యాలలోని కుందారంలో 8.8, భూపాలపల్లిలోని తాడిచెర్లలో 8.3, నిర్మల్ లోని అక్కాపూర్?లో 8.1, కామారెడ్డిలోని గాంధారిలో 7.8 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది. కరీంనగర్ ?జిల్లాలోని రామడుగు మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన రిజ్వాన బేగం ఇల్లు వర్షానికి కూలిపోయింది. కొత్తపల్లి, గంగాధర మండలంలోని గట్టుభూత్కూర్ చెరువులు మత్తడి దుంకుతున్నాయి. జగిత్యాల జిల్లాలో జగిత్యాల, మెట్?పల్లి, ధర్మపురి, రాయికల్ మున్సిపాలిటీల్లో భారీ వర్షంతో ఇండ్లలోకి వరద చేరింది. ఈదురు గాలులకు చెట్లు కూలిపోయాయి. గోదావరిఖనిలో రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఆర్టీసీ బస్సు వరదలో నిలిచిపోయింది. వర్షం కారణంగా సింగరేణి పరిధిలోని నాలుగు ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులలో ఉదయం షిఫ్టులో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో కోరెం వాగు, స్తంభంపల్లి వద్ద గంజి వాగు పొంగడంతో రాకపోకలు నిలిచిపోయాయి.

నిర్మల్ పట్టణంలో రెండు గంటలపాటు కురిసిన భారీ వర్షానికి డాక్టర్స్ లేన్, మంచిర్యాల చౌరస్తా, విశ్వనాథ్ పేట్, వైఎస్సార్ కాలనీ, ఇందిరానగర్ ప్రాంతాలు నీటమునిగాయి. బైంసా పట్టణంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కామారెడ్డిలో ఆదివారం తెల్లవారుజామున జోరు వాన కురిసింది. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట, నాగిరెడ్డిపేట, గాంధారి తదితర మండలాల్లో కురిసిన వర్షానికి వాగులు పొంగిపొర్లాయి. కరీంనగర్, మంచిర్యాల హైవేపై వెల్గటూర్ సొసైటీ ఆఫీసు ముందు పెద్ద చెట్టు విరిగిపడింది. జనగామలో చెట్లు విరిగిపడి విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం వెంగంపేట, కేశవపట్నం, సీతానగరం, గుండెంగ గ్రామాల్లో మక్క చేన్లు నేల కొరిగాయి. చేతికందిన పంట నేల పాలైందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.


**మూడు చోట్ల పిడుగులు..**

రాష్ట్రంలో పిడుగులు పడి ఇద్దరు చనిపోయారు. సిరిసిల్లలోని బీవై నగర్ కు చెందిన పడిగే సతీశ్(30) ఆదివారం ఉదయం స్నేహితులతో కలసి క్రికెట్ ఆడేందుకు చిన్నబోనాల గ్రౌండ్ కు వెళ్లాడు. క్రికెట్ ఆడుతుండగా వర్షం పడటంతో దగ్గరలోని చింతచెట్టుకు కింద నిలబడ్డాడు. ఆయనపై పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మెకానిక్ గా పనిచేసే సతీశ్?కు భార్య మధుప్రియ, పది నెలల వయసున్న కొడుకు ఉన్నారు. పొలంలో ఉండగా పిడుగు పడి కుమ్రం భీమ్ జిల్లా వాంకిడి మండలం ఎనగొందిలో ఆత్రం గోవింద్ రావు (35) చనిపోయాడు. గోదావరిఖనిలోని అంబేద్కర్‌నగర్ లో పిడుగుపాటుకు 25 టీవీలతో పాటు సెట్‌అప్ బాక్స్‌లు కాలిపోయాయి. దగ్గర్లోని ఫైవింక్లయిన్ చౌరస్తాలో తోపుడు బండిపై బజ్జీలు అమ్ముకునే లక్ష్మి.. పిడుగు శబ్దానికి వణకడంతో కడాయిలోని నూనె మీద పడి తీవ్ర గాయాలయ్యాయి.

**నిండుతున్న కడెం ప్రాజెక్టు..**

కడెం ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రాజెక్ట్ కెపాసిటీ 7.603 టీఎంసీలు కాగా ప్రస్తు తం 6.684 టీఎంసీల నీరుంది. పైనుంచి 33,546 క్యూసెక్కుల ఇన్?ఫ్లో ఉండగా, ప్రాజెక్టు మూడు గేట్లు ఎత్తి 36,079 క్యూసెక్కులను కిందికి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. కాగా, ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం తర్నంవాగులో ఆదివారం ఒక్కసారిగా వరద ఉధృతి పెరిగింది. ఇద్దరు కూలీలు వరదలో చిక్కుకోగా, స్థానికులు కాపాడారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల కార్యక్రమానికి హాజరైన పంజాల రామాంజనేయులు గౌడ్



వలిగొండ సెప్టెంబర్ 3 శుభ తెలంగాణ :బీబీనగర్ పట్టణ కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో బోనాల మహోత్సవానికి ముఖ్యఅతిథిగా భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బంజారా రామాంజనేయులు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తమ ఆతిథ్యం స్వీకరించి వచ్చిన రామాంజనేయులు గౌడ్ కి రజక సంఘం సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు సభ్యులు సామల వేణు, తొమ్మిదవ వార్డు సభ్యులు గౌరుకంటి గండయ్య -సత్య లక్ష్మి, అదేవిధంగా గోలనుకొండ ముత్యాలు, వెంకటేష్ రమేష్ కిరణ్ శ్రీకాంత్ సాయి తదితరులు రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లాలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు

- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ చంద్రమోహన్



తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :ప్రజా జీవనంలో శాంతికి భంగం కలుగకుండా జిల్లాలో ప్రశాంత వాతావరణం కొనసాగించడానికి సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ నిబంధనలను అమలు చేయడం జరుగుతుందని జిల్లా యస్పి అన్నారు. ప్రజా సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, ఊరేగింపులు, బహిరంగ సభలు, ప్రజలు గుమికూడే కార్యక్రమాలను చేపట్టాలంటే ముందస్తుగా డీఎస్పీ అనుమతి ఖచ్చితంగా పొందాల్సిన అవసరం ఉంటుందన్నారు. ఒక నెల రోజుల పాటు ఈ నిబంధన అమలులో ఉంటుందని నిబంధనల ప్రకారం నిషేధిత ఆయుధాలు, కత్తులు , కర్రలు, జెండా కర్రలు, దుడ్డు కరలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసిగొల్పే ఎటువంటి ఆయుధాలు, సామగ్రీని కలిగి ఉండ కూడదని జనజీవానికి ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు పూర్తిగా నిషేదం. ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షకు అర్హులు అవుతారని శాంతి పూర్వకంగా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నా ముందస్తుగా అన్ని వివరాలు వెల్లడించి అనుమతులు కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఎస్పీ తెలిపారు...

## మహిళ మెడలో నుండి బంగారు పుస్తెలతాడును లాక్కెళ్ళిన దుండగులు


- కారులో వచ్చి మెడపై కత్తి పెట్టి భయపెట్టిన దుండగులు



వలిగొండ సెప్టెంబర్ 3 శుభ తెలంగాణ :మహిళ మెడలోని పుస్తెలతాడు అపహరణకు గురైన సంఘటన వలిగొండ మండలంలోని వర్కట్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకెళ్తే వలిగొండ యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని వర్కట్ పల్లి గ్రామానికి చెందిన ఎర్రగోని నాగమణి భర్త శ్రీనివాస్ వృత్తిరీత్యా వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుంటారు. రోజు మాదిరిగానే వ్యవసాయ పనుల నిమిత్తం పొద్దుటూరు రోడ్డులోని తన బావి వద్దకు వెళ్ళుచుండగా నెంబర్ ప్లేట్ లేని తెలుపు రంగు స్విఫ్ట్ కార్లో ఆమెను దాటుకుంటూ వెళ్లి ఆమె వెనకాల కారును ఆపి ముందుగా ఒక వ్యక్తి కొబ్బరి బోండాలు నరికే కత్తితో ఆమె దగ్గరికి వచ్చి మెడ మీద కత్తి పెట్టి అరిస్తే చంపుతా అని బెదిరించి ఆమె మెడను వంచగా రెండో వ్యక్తి ఆమె మెడలోని మూడున్నర తులాల పుస్తెలతాడును లాక్కొని దానికున్న పుస్తెను తెంపి చేతిలో పెట్టి వర్కట్పల్లి వైపు పరారయ్యారు. దీనిపై విచారించి తగు న్యాయం చేయాలని ఆమె కోరారు. దీనిపై కేసు నమోదు చేసుకొని ఎస్ఐ పెల్లిళ్ల ప్రభాకర్ దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తోనే పేదలకు న్యాయం

- పిఎసిఎస్ మాజీ చైర్మన్ నిరంజన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జక్కుల రామ్ రెడ్డి



తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :కాంగ్రెస్ పార్టీ తోనే పేద,బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని పిఎసిఎస్ మాజీ చైర్మన్ నిరంజన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జక్కుల రామ్ రెడ్డి లు తెలిపారు. మండలంలోని హరిపిరాల గ్రామంలో సుమారు 100 మంది బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నియోజకవర్గ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, దయాకర్ రావు పాలనతో ప్రజలు విసిగిపోయారని తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజలు చూపు కాంగ్రెస్ వైపు ఉందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను, ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో తిరగాలని, ప్రజల మధ్య ఉంటూ ముందుకు సాగాలని సూచించారు. చేరిన వారిలో వల్లపు హరీష్, వల్లపు అనిల్, ఎర్రబోయిన కృష్ణమూర్తి, చిల్లూరు వెంకటేష్,పనికర సాగర్, నిమ్మల అఖిల్, ఎరసాని శ్రీకాంత్, మేకల మని, వల్లపు కుమారస్వామి, మడిపెద్ది రామ్మూర్తి తోపాటు పలువురు యువకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిత్తలూరు శ్రీనివాస్ గౌడ్,చెవిటి సధాకర, మేకల కుమార్, నల్లపు రాజు వల్లపు నారాయణ, రావుల కిషన్ రెడ్డ

# నేటి వల్మిడి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ పున: ప్రతిష్టను విజయవంతం చేయాలి

- కొడకండ్ల, పాలకుర్తి, దేవరుప్పుల మండలాల నాయకులతో ప్రత్యేకంగా సమావేశమై వల్మిడి ఆలయ ప్రారంభోత్సవం పై దిశా నిర్దేశం చేసిన మంత్రి ఎర్రబెల్లి
- రేపటి ఏర్పాట్లపై సమన్వయంతో పని చేయడానికి ప్రజాప్రతినిధులకు బాధ్యతలు అప్పగించిన ఎర్రబెల్లి



తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :సోమవారం రోజు ఘనంగా నిర్వహించనున్న వెల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం ప్రారంభోత్సవం స్వామి వార్ల ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు చేశారు. వాల్మీకి నడియాడిన నేల అయిన వల్మిడిలో శ్రీ రామచంద్రస్వామి ఆలయాన్ని పునర్నిర్మించుకోని రేపు ప్రారంభించుకుంటున్నాం అన్నారు. పాలకుర్తి క్యాంప్ కార్యాలయంలో ఆలయ ప్రారంభ ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించి ప్రజా ప్రతినిధులకు కార్యక్రమ ఏర్పాట్ల బాధ్యతలను అప్పగించారు. ఆలాగే కొడకండ్ల, దేవరుప్పుల, తొర్రూరు, రాయపర్తి, పెద్ద వంగర మండలాల నాయకులతో గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి, రేపు వాల్మీడి లో జరుగబోయే ఉత్సవాలను విజయవంతం చేయడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా కార్యకర్తలు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ, ఆది కావ్యంగా కీర్తినందుకున్న రామాయణాన్ని రాసిన వాల్మీకి వల్మీడికి చెందిన వాడుగా చరిత్ర బెబుతున్నది. రాములోరి గుడి మీద రాముడు, సీత ఉండేవారట. ఈ పక్కనే మహాకవి పాల్కురికి సోమనాథుడు, సహజకవి బమ్మెర పోతనల జన్మస్థానాలున్నాయి. ఇంత పురాతన సాహిత్య చరిత్ర ఉన్న ప్రాంతం ఈ భూమి మీద మరోటి లేదు. ఇంత గొప్ప చారిత్రాత్మక ప్రాంతానికి మనమంతా వారసులం. ఈ వల్మీడి రాములోరి గుట్ట మీద స్వయంభుగా వెలసిన శ్రీ సీతారామచంద్ర స్వామిదేవాలయాన్ని పునః ప్రారంభిస్తున్నాం. ఆలయంలోని విగ్రహాల పునఃప్రతిష్టాపన కార్యక్రమాలు ఈ నెల 1వ తేదీన ప్రారంభం అయ్యాయి. రేపు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా వల్మీడి శ్రీ సీతారామచంద్ర స్వాముల వారి విగ్రహాల పున: ప్రతిష్టాపన జరగనుండగా, మంత్రులు హరీష్ రావు, ఇంద్రకరణ్ రెడ్డి, సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్, ఇతర ప్రజా ప్రతినిధులు రానున్నారు. ఈ కార్యక్రమాలకు సకుటుంబ సపరివార సమేతంగా తరలి రావాలని ప్రజలకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మరోసారి పిలుపునిచ్చారు. ఇక్కడ ప్రతి ఏటా శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. వల్మీడీలో తలంబ్రాలు పడిన తర్వాతనే భద్రాచలంలో తలంబ్రాలు పడతాయని ప్రతీతి. ఇంత గొప్ప దేవాలయాన్ని పునరుద్ధరించి పూర్వవైభవం తేవాలని సంకల్పించాను. సీఎం కేసీఆర్ గారు అండగా నిలిచారు. అడిగిన వెంటనే నిధులు ఇచ్చి ప్రోత్సహించారు. ఐదు కోట్ల రూపాయలతో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ పునరుద్ధరణ కార్యక్రమం ప్రారంభమైందని మంత్రి తెలిపారు.
ఈ సమీక్ష సమావేశంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి ప్రజల గుండెల్లో టీడీపీ

**టీడీపీ తొర్రూరు, పాలకుర్తి మండలాల అధ్యక్షులు భోగభాస్కర్, ల్యాబ్ వెంకన్న**



తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :అభివృద్ధి, సంక్షేమంతో తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాలను పెంచిన తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ పాలకుర్తి నియోజకవర్గ జనం గుండెల్లో ఉంటుందని టీడీపీ తొర్రూరు, పాలకుర్తి మండలాల అధ్యక్షులు భోగభాస్కర్, ల్యాబ్ వెంకన్న లు అన్నారు.
ఆదివారం డివిజన్ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ , వెంకన్నలు మాట్లాడుతూ...20 ఏళ్ల క్రితం టీడీపీ ప్రభుత్వం వేసిన పునాదుల వల్లే తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ఉందని స్పష్టం చేశారు. తెలుగుదేశంలో ఎదిగిన ప్రస్తుతం మంత్రి దయాకర్ రావు బీఆర్ఎస్ లో చేరాక పాలకుర్తి నియోజకవర్గంలో ఏ పార్టీ ఉండకూడదనే విధంగా వ్యవహరిస్తున్నాడన్నారు. నియోజకవర్గం లోని 6 మండలాల్లో తెలుగుదేశం నాయకులు ఎర్రబెల్లికి ఎదురొడ్డి నిలుస్తున్నామని తెలిపారు. నిలకడ లేని ఇందిర పార్టీ మారితే తెలుగుదేశానికి వచ్చే నష్టమేమీ లేదన్నారు. గత కొంతకాలంగా టిడిపికి నియోజకవర్గ బాధ్యున్ని కేటాయించకపోవడంతో మండలాల వారీగా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. నియోజకవర్గానికి బాధ్యున్ని కేటాయిస్తే రెట్టించిన ఉత్సాహంతో పార్టీని క్షేత్రస్థాయికి తీసుకు వెళ్తామని స్పష్టం చేశారు. వెంటనే అన్ని మండలాల్లో మండల కమిటీలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర, జిల్లా నాయకులు చొరవ చూపాలన్నారు. ఎక్కడుందీ తెలుగుదేశం అనేవాళ్లు ఇక్కడికొచ్చి చూస్తే తెలుస్తుంది తెలుగుదేశం ఎక్కడుందో అన్నారు. పాలకుర్తి ప్రజల గుండెల్లో తెలుగుదేశం ఉందన్నారు. 41 ఏళ్లుగా ప్రజా సేవ చేస్తున్న టీడీపీ పుట్టింది తెలంగాణ గడ్డపైనేని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు టీడీపీ ప్రజల కోసమే పని చేస్తోందని వెల్లడించారు.
ఈ కార్యకరంలో మాజీ ఎంపీటీసీ అహల్య కుమారస్వామి, కొడకండ్ల మండల అధక్షులు బైన బిక్షపతి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గణపురం ఎల్లయ్య, పాలకుర్తి మండల కార్యదర్శి గుగులోత్ రమేష్, టీఎన్ఎస్ఎఫ్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి బాషబోయిన యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సందేశాత్మక చిత్రాలు రావాలి

**ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు**



తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :సమాజానికి మేలు చేకూర్చే సందేశాత్మక చిత్రాలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు తెలిపారు.స్థానికుడు పాలిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గత పది రోజులుగా పట్టణంలో శారద మూవీ మేకర్స్ తెరకెక్కిస్తున్న ఓ చిత్రం షూటింగ్ ఉత్సాహంగా సాగుతోంది.
ఆదివారం తొర్రూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో చిత్ర దర్శకుడు నాగ్ అద్దంకి పర్యవేక్షణలో హీరో రాజ్యం, హీరోయిన్ కాజల్ కిరణ్, ఇతర నటీనటులపై కీలక సన్నివేశాలను చిత్రీకరించారు.సినిమా షూటింగ్ స్పాట్ కు ఉషా దయాకర్ రావు చేరుకొని చిత్రీకరణను వీక్షించారు. చిత్ర యూనిట్ సభ్యులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.
ఈ సందర్భంగా ఉషా దయాకర్ రావు మాట్లాడుతూ... సమాజానికి దారి దివిటీగా వ్యవహరిస్తూ.. ప్రజల ను జాగృత పరచడంలో సినిమా పాత్ర ఎనలేనిదని కొనియాడారు.
కదిలే సమాజపు రూట్ మార్కర్లుగానూ టార్చ్ బియరర్లుగానూ సినిమా వాళ్లు నడుస్తారని, సమాజ రుగ్మతలను అంతం చేసేందుకు తగిన పరిష్కారాల పనిలో వారు ఉంటారని తెలిపారు.
సమాజ మార్పులో సినిమా పాత్ర కీలకమని తెలిపారు. మానవ సంబంధాలు, కుటుంబ విలువలు, దేశభక్తిని రగిలించే చిత్రాలు మరెన్నో రావాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, ఏఎంసీ చైర్ పర్సన్ పసుమర్తి శాంత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, కెమెరామెన్ నరసింహ, మ్యూజిక్ డైరెక్టర్ సంతోష్, మేనేజర్ రమేష్, కాస్ట్యూమ్స్ మైహి, ఆర్టిస్టులు భార్గవి, అల్లం చిన్నకోటయ్య, ధారావత్ దేవి, బిక్షపతి నాయక్, సోమారపు శ్రీకాంత్,చిత్ర యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ సమావేశం



శుభ తెలంగాణ : చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరీ దేవాలయంలో పెట్టె గణనాధునికి సంబంధిచిన గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహించారు సమావేశంలో పాల్గొన్న. నారాయణ, రవి, ప్రదీప్ జగదీశ్వర్, లక్ష్మణ్, ప్రసాద్, సుదర్శన్,చెన్నయ్య, సాయి, చక్రం, అభినవ్, రవి, యాదయ్య, రఘు, అజయ్, రాజు, తదితరులు పాల్గొన్నారు

## నూతన గృహ ప్రవేశనికి హాజరైన ఎమ్మెల్యే

- రమావత్ రవీంద్ర కుమార్



శుభ తెలంగాణ :చింతపల్లి మండలంలోని నసర్లపల్లి గ్రామ సర్పంచ్ పున్ రెడ్డి సుమతిరెడ్డి గారి కుమారుడు పున్ రెడ్డి మణికాంత్ రెడ్డి గారి గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి , చింతపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి మరియు బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, నసర్లపల్లి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతతోనే పద్మశాలీల సమస్యల పరిష్కారం

పద్మశాలి సంఘం జిల్లా కన్వీనర్ వన్నాల సాగర్



తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :ఐక్యతతోనే పద్మశాలీల సమస్యల పరిష్కారం సాధ్యమని పద్మశాలి సంఘం జిల్లా కన్వీనర్ వన్నాల సాగర్ అన్నారు. హైదరాబాదులో జరిగిన పద్మశాలీల రాజకీయ శంఖారావం సభకు ఆదివారం డివిజన్ కేంద్రం నుంచి పద్మశాలి ప్రతినిధులు తరలి వెళ్లారు. స్థానిక విశ్రాంతిభవనం ఎదుట శంఖారావం సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....
అన్ని రంగాల్లో ముందున్న పద్మశాలీలు రాజకీయ రంగంలో వెనుకంజలో ఉన్నారని, రానున్న రోజుల్లో ఐక్యతను చాటి రాజ్యాధికారం సాధించుకుందామని అన్నారు. బీసీ జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న పద్మశాలీకు చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం లేదని, అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకొని చట్టసభలకు ప్రాతినిధ్యం కల్పించకుండా విస్మరిస్తున్నాయని అన్నారు. గ్రామాల్లో వార్డు సభ్యుడి నుంచి అసెంబ్లీ వరకు పద్మశాలీల ప్రాతినిధ్యం ఉండే విధంగా రానున్న రోజుల్లో క్రియాశీలకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు.
బడుగు వర్గాలు, పద్మశాలీలు మరింత అభివృద్ధి చెందాలంటే చట్టసభల్లో పద్మశాలీలకు తగిన ప్రాధాన్యం కల్పించాలన్నారు.
ఈ కార్యక్రమంలో నాయకులు వంగ అమరేందర్,అంకం సురేష్, చందా రాజు, బుదారపు చంద్రమౌళి, మార్గం ఉపేందర్, గుండా ప్రభాకర్, కొండబత్తుల వీరయ్య, జిగిజెర్ల శ్రీను, అనుమాండ్ల వెంకటేశ్వర్లు, బొమ్మ వెంకటేశ్వర్లు, ములక కృష్ణమూర్తి, కేసముద్రం నుండి మండల అధ్యక్షులు సామల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద మధ్యతరగతి ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం

- కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అనడం అవివేకం
- పడమటి గూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పలయ్య



**నర్సింహుల పేట , శుభ తెలంగాణ :** సామాన్య పేద మధ్యతరగతి ప్రజలను మరిచి కార్యకర్తలకు సంక్షేమ పథకాలు అనడం అవివేకమని పేద మధ్యతరగతి ప్రజలను మోసం చేసిన ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పడమటి గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కుల ఉప్పలయ్య యాదవ్ అన్నారు.
ఆదివారం బూత్ స్థాయి సమీక్ష సమావేశం గ్రామంలోని రామన్న ఇంటి వద్ద జరిగిన సమావేశంలో ఉప్పలయ్య మాట్లాడుతూ గ్రామాలలో సైతం బిఆర్ఎస్ పార్టీ ఆగడాలు మితిమీరి పోయాయని సీనియర్ ఎమ్మెల్యే అని చెప్పుకుంటున్న రెడ్య నాయక్ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అనడం ఏమిటని వారు ప్రశ్నించారు. గ్రామాలలో అధికార పార్టీ వర్గాలుగా విడిపోయి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు. కొంతమంది పడమటి గూడెం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలకు ఏ పథకం ఇవ్వమని మీరు కాంగ్రెస్ పార్టీ కాబట్టి కుదరదు అనడం సిగ్గుచేటని అదేవిధంగా కాంగ్రెస్ నాయకుల వద్ద ఎలాంటి పన్నులు వసూలు చేయవద్దని పథకాలు ఇచ్చిన వారి వద్ద మాత్రమే ఓట్లు అడగాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. పడమటి గూడెం గ్రామంలో బిసి బందు మరియు ఇండ్ల విషయంలో అధికార పార్టీ నాయకులకు మాత్రమే వారి పేర్లు మాత్రమే వచ్చాయని నిరుపేదలను మరిచారని వారు తెలిపారు. వికలాంగులకు బీసీ సంక్షేమ పథకం లక్ష రూపాయలు లబ్ధి చేకూరలేదని, ఇండ్లు పూర్తిస్థాయిలో నిర్మాణం చేసిన గతంలో కట్టుకున్న వారికి కూడా లిస్టులో పేరు రావడం ఏంటి అని వారన్నారు. గ్రామంలో వర్గాలతో పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని అధికార పార్టీ నాయకులు ఇష్టాను రీతిగా వ్యవహరిస్తున్నారని ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలని పేద మధ్యతరగతి ప్రజలను మోసం చేసిన ఏ ప్రభుత్వం చరిత్రలో నిలిచిన దాఖలు లేవని సరైన సమయంలో ఓటర్లు స్పందించాలని వారు కోరారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీలకు అతీతంగా పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలను అందిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కాంటెస్టెడ్ ఎంపీటీసీ మహిపాల్ రెడ్డి వార్డు సభ్యులు ప్రతాపరెడ్డి సతీష్ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షులు చిర్ర ఉపేందర్ గౌడ్ గ్రామ పార్టీ సహాయ కార్యదర్శి దసరోజు కనకాచారి గ్రామ ఉపాధ్యక్షులు ఆరునుర్ల రాములు పార్టీ ఆర్గనైజింగ్ ఇంచార్జ్ సతీష్ గౌడ్ చిర్ర రాములు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీరుక్మిణి పాండురంగడి ఊరేగింపు



**శుభ తెలంగాణ :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం జాంబిగి(కె) గ్రామంలో శ్రీరుక్మిణిపాండురంగడి విగ్రహ ప్రతిష్టపన మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం భక్తులు డప్పుచప్పుళ్ల తో ఆనందోత్సాహాలతో భగవంతుని నామస్మరణ తో భజన చేసుకుంటూ,మహిళలు బోనాలతో పురవీధులగుండా ప్రతేకంగా అలంకరించిన వాహనంలో శ్రీరుక్మిణిపాండురంగడి విగ్రహాలతో వైభవంగా ఊరేగింపును నిర్వహించడం జరిగింది, అలాగే గత కొన్నిరోజుల నుండి సప్త కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కోనసాగుతుంది,సప్త కార్యక్రమం ముగిసే వరకు ఆలయ సన్నిధిలో నిరంతరం అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# అందునికి ప్రభుత్వం ఆదుకోవాలి -పిల్లి లింగం




**శుభ తెలంగాణ :** మండల కేంద్రంలో చింతపల్లి గ్రామానికి చెందిన పుట్టుకతోనే అంధుడైన పిల్లి లింగం యొక్క తల్లిదండ్రులు గత పది సంవత్సరాల క్రితమే అనారోగ్యంతో మరణించారు. గ్రామంలో ఉండటానికి ఇల్లు లేకపోవడంతో టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ కొరకు పలు దఫాలు అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు అయితే జాబితాలో లింగం పేరు లేకపోవడం అయిదు శాతం వికలాంగులకు హక్కుఅనే మాట చింతపల్లి అధికారులు విస్మరించారని ఇప్పుడు దిక్కు తోచని పరిస్థితిలో ఉన్న లింగం కు వెంటనే అధికారులు ఎమ్మెల్యే అతనిపై చొరవ చూపి న్యాయం చేయాలని నిరుపేద కావడంతో కటిక దరిద్రం లో ఉన్న ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పిల్లిలింగం కోరుతున్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ దుదిమెట్ల బాలరాజు యాదవ్



**శుభ తెలంగాణ :** అడ్డగూడూరు మండల పరిధిలోని జానకిపురం గ్రామానికి చెందిన బోయిని యకాస్వామి వివాహం అమ్మనబోలు సమ్మక్క సారక్క ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ వివాహానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ దుదిమెట్ల బాలరాజు యాదవ్ తెలంగాణ రాష్ట్ర షిప్స్ అండ్ గోట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన రాము యాదవ్,రిటైర్డ్ టీచర్ గురుమూర్తి,మంటిపల్లి సతీష్,బుర్రు అనిల్, ననుబోతు సైదులు,లోడంగి మల్లేష్, మార్తా రమేష్, ఏలేందర్,కుతాటి నరేష్,శ్రవణ్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన పచ్చిమట్ల శివరాజ్ గౌడ్

- పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన నాయకుడు



**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని మొగిలిపాకలో యాదవ సంగం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామీ ఆలయ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ ఒక లక్ష రూపాయల విరాళం అందజేశారు. అదే గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఆలయ కమిటీ సభ్యులకు 20 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన మొగిలిపాక ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 10 వేల రూపాయలు, మండలంలోని లింగరాజుపెల్లిలో మృతిచెందిన చాట్ల మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లు పాస్లుసం సతీష్ గౌడ్, అశోక్ గౌడ్,బతిని నాగేష్ గౌడ్,పబ్బు ఎల్లయ్య, రామ్ బాబు,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి దీవెనలు ఉండాలి:

............వడ్త్య దేవేందర్ నాయక్




**శుభ తెలంగాణ ::** దేవరకొండ శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని దేవరకొండ పట్టణం ఖిల్లా బజారులో ఉన్న పెద్దమ్మ తల్లిని దర్శించుకుని దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, యంపీపి జాని యాదవ్, రైతుబందు అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య గార్లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులందరికీ శ్రావణ మాసం చాలా పవిత్రమైనదని ప్రజలందరూ జగన్మాత ఆశీస్సులు పొందాలని కోరారు. ప్రకృతి పరంగా ఈ మాసంలో తేలికపాటి తేమతో అంటువ్యాధులు కలిగి ప్రజలంతా అనారోగ్యానికి గురవుతారు. ప్రకృతిలో జరిగే ఈ మార్పును గమనించిన మన పూర్వీకులు ఈ మాసంలో ప్రకృతి దేవతలను పూజించే ఆచారాన్ని మనకు అందించారు. వేప, పసుపు వంటి ఆయుర్వేద గుణాలు కలిగిన మూలికలను ఉపయోగిస్తూ దేవతలకు పూజ విధానాలను తయారు చేశారు. భక్తి, సమాజ హితం కలిగిన ఈ శ్రావణ మాస పుజలను ప్రజలంతా విధిగా జరుపుకొని ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, పడి పంటలతో సుఖంగా ఉండాలని ఆకాంక్షిస్తూ దేవరకొండ నియోజక వర్గ ప్రజలందరిపైన ఆ జగన్మాత ఆశీస్సులు ఉండాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు నక్క వెంకటేశ్, నేతాళ్ళ వెంకటేశ్, బస్తి వాసులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు


# అంగరంగ వైభవంగా బోడ్రాయి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

- గ్రామ దేవతలకు ప్రతినిధి బొడ్రాయి
- దైవ చింతనతో మానసిక ప్రశాంతత..
- సంస్కృతి, సంప్రదాయాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల్లో దండెం రాంరెడ్డి .. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బొడ్రాయి పండుగ నిర్వచనం అని టీపీసీసీ కమిటీ సభ్యులు ,ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులుదండెం రాంరెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పెద్ద అంబర్ పేట్ గ్రామంలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట,పోత లింగన్నల స్వామి మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బొడ్రాయి పండుగ నిర్వచనం అన్నారు. బొడ్రాయి అనేది గ్రామ దేవతలకు ప్రతినిధి అన్నారు. ఊరి భౌగోళిక పరిమాణం, ఊరి నిర్మాణం పైన ప్రజలాంటిదరికీ అవగాహన కల్పించడం కోసమే ఈ పండుగ చేస్తారని అంటారన్నారు. ప్రతీ ఒక్కరు తమ తమ మత ఆచారాల కు అనుగుణంగా దైవ చింతన ను కలిగి ఉండాలని తద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని అందులో భాగంగానే ఆడపడుచులను సైతం పిలుస్తారని. ఊరిలోని వారంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కౌన్సిలర్లు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కంకణాల వెంకట్ రెడ్డి



**శుభ తెలంగాణ :** చింతపల్లి మండలంలోని పొలెపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన మొగుతాల జంగయ్య - విజయ లక్ష్మి గార్ల కుమారుడు శివ-మమత గార్ల వివాహానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముద్దం జోగయ్య, మోగుతాల శంకర్,ముద్దం తిరుపతి,పిట్టల శాయిలు,పొలె యాదయ్య,ఈరటి చిన్న శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి మల్లారెడ్డి


## జోహార్ నగర్ రూపు రేకుల్ని మార్చేస్తా అంటున్న మంత్రి మల్లారెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శుభ తెలంగాణ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్1లో వీధి కుక్కల నియంత్రణ కొరకై యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్, మురికివాడ శుద్ధి కేంద్రం పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ జోహార్ నగర్ లో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉన్నందువల్ల వాటిని సంరక్షించుకోవడానికి యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ కి భూమి పూజ చేయడం జరిగింది అని అన్నారు జవహర్ నగర్ లో క్రీడామైదానం కోసం గతంలో సలాం కేటాయించడం జరిగిందని దాని అభివృద్ధి చేయడకై 18వ డివిజన్ కార్పొరేటర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ తమ సొంత నిధులు విచ్చించి గ్రౌండ్ ని అభివృద్ధి చేస్తున్నారని వారికి మంత్రి మల్లారెడ్డి ప్రశంసలు కురిపించారు పార్కుకు మరియు వైకుంఠధామాలకు పనులు ప్రారంభించడం జరిగిందని అతి త్వరలో పనులన్నీ ముగించి జోహార్ నగర్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని జానగర్ రూప్ రేఖల్ని మార్చి నెంబర్ వన్ మోడల్ టౌన్ గా మారుస్తామని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తామని ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, జవహర్ నగర్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు బి ఆర్ ఎస్ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజలకు నీటి ఎద్దడిని తీర్చిన ఎమ్మెల్యే పైళ్ల

కృతజ్ఞతలు తెలియజేసిన కాలనీవాసులు



**వలిగొండ శుభ తెలంగాణ :** వలిగొండ పట్టణ కేంద్రంలో భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ ఫౌండేషన్ ద్వారా పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో గ్రామ ప్రజల నీటి అవసరాలను తీర్చేందుకు బోరును వేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎమ్మె లింగస్వామి మాజీ ఎంపీపీ శ్రీరాముల నాగరాజు 1 వ వార్డు సభ్యురాలు ఏక్కలదేవి ప్రమీల ఏక్కల దేవి శ్రీనివాస్ బల్గురి నరేష్ రెడ్డి ఆదిమూలం సోమేష్ మైసొళ్ల శ్రీకాంత్ రేవెల్లి జాషువా కాలనీ వాసులు పాల్గొని సంతోషం వ్యక్తం చేసి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

# కొల్లాపూర్ నియోజక వర్గంలో నీ ఆటలు సాగవు జూపల్లీ..!!

- గతంలోనే నిన్ను ప్రజలు తరిమిన విషయం మర్చిపోయావా..?
- నీ నోటిని అదుపులో పెట్టుకొని మాట్లాడు మాజీ మంత్రి
- ఎమ్మెల్యే భీరం పై ఆరోపణలు చేస్తే సహించం..!
- దేవని కుమార్ మాదిగ హర్షన్న యువసేన నాయకులు



**కొల్లాపూర్ శుభ తెలంగాణ :** కొల్లాపూర్ నియోజక వర్గం లో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గడప గడప కాంగ్రెస్ కార్యక్రమంలో తిరుగుతూ కోడేరు మండలం ఎత్తం గ్రామంలో మాట్లాడుతూ, కొల్లాపూర్ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని డీకే మాదిగ ఒక ప్రకటనలో మాజీ మంత్రిపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యంగ్ డైనమిక్ లీడర్ బీరం హర్షవర్ధన్ రెడ్డి పై ఆరోపణలు చేస్తున్నావు అనీ హర్షవర్ధన్ రెడ్డి ని గ్రామంలోకి రానీయవద్దని చెబుతున్నావా ఫస్ట్ నిన్ను ప్రజలు గతంలో తరిమికొట్టిన విషయం మర్చిపోయావా.? అంటూ గత పరిస్థితినీ రాబోయే ఎలక్షన్ లో కూడా కచ్చితంగా మీ ముందుకు తీసుకొస్తాం తెలుసుకో అంటూ జూపల్లి పై మండిపడ్డారు. మా హర్షవర్ధన్ చేస్తున్న కార్యక్రమాలు మింగుడు పడక, ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తే నిన్ను ప్రజలే తరిమికొడతారని ఆయన మాట్లాడడం జరిగింది.హర్షన్న యువసేన నాయకులు దేవని కుమార్ మాదిగ ఒక ప్రకటనలో జూపల్లి గారు మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండించారు. గతంలో 9 సంవత్సరాల పాలనలో టిఆర్ఎస్ పార్టీలో తమరు లేరా, అప్పుడు ఉన్న మిగులు బడ్జెట్ అప్పుల పాలు అయిందని చెబుతున్నావు. తమరు అప్పుడు కూడా ఉన్నారు కదా! మరి తమరు ఏం చేశారయ్యా,జూపల్లి కోడి గుడ్డు మీద ఈకలు పీకారా అని జూపల్లి ని విమర్శించారు. నీ చరిత్ర మొత్తం 19 సంవత్సరాలుగా లూ టీలు,దొంగతనాలు, స్కాములు, భూ కబ్జాలు,అన్ని స్వయంగా మీ పార్టీలో ఉన్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్ రెడ్డి స్వయంగా చెప్పారు అనీ అయినా మీరు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు అని ఆయన మాజీ మంత్రిపై విరుచుకుపడ్డారు నీవు నిజంగా ఒంటరు పక్షి అయినావు కాబట్టి దిక్కుతోచక ఎవరు వెంటలేక మతిభ్రమించి లేనిపోని మాటలు ఎమ్మెల్యే మీద మాట్లాడితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని తమరికి మర్యాదపూర్వకంగా చెబుతున్నాం.అనీ నీకు నిజంగా దమ్ముంటే కాంగ్రెస్ పార్టీ నుండి బీఫామ్ తో కూడిన టికెట్ తెచ్చు కొని నీ చిత్తశుద్ధి నిరూపించుకో. అంతే తప్ప నువ్వు చేసేది ఏమీ లేదు శూన్యం తప్ప. అంటూ ఇంకొక్కసారి మా ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తే మర్యాదగా ఉండదు అని వినయ పూర్వకంగా ఆయన తెలిపారు. కొల్లాపూర్ నియోజక వర్గంలో ఇక నీ ఆటలు సాగవు అని ఆయన జూపల్లినీ అన్నారు. ఈ విధంగా ఎమ్మెల్యే బీరం హర్షన్న యువసేన నాయకులు దేవని కుమారు మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు.

# బాల వెలుగు పాఠశాలకు పదివేల రూపాయల విలువగల భోజనాల ప్లేట్లు పంపిణీ.

- దొమ్మేటి రవి గుంటుపల్లి రాంబాబు ఇద్దరి మిత్రుల ఔదార్యం.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శుభ తెలంగాణ :** స్థానిక సంతోష్ నగర్ లోని బాల వెలుగు పాఠశాలకు పదివేల రూపాయల విలువ గల 80 భోజనాల ప్లేట్లను వితరణగా అందజేసి ఇద్దరు మిత్రులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు, పీకే ఓసీలో ఈపి ఆపరేటర్ గా పనిచేసి పదవీ విరమణ చేసిన గుంటుపల్లి రాంబాబు మరియు తన మిత్రుడు స్థానిక కాంట్రాక్టర్ దొమ్మేటి రవి ఇరువురి ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఈ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి సింగరేణి సేవా సమితి సభ్యులు నా సర్ పాషా సమన్వయ కర్తగా వ్యవహరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిగా దాతల దాతృత్వంతో నడుస్తున్నటువంటి బాల వెలుగు పాఠశాలలో మణుగూరు సమీప గ్రామాలకు చెందిన గిరిజన, గిరిజనేతర నిరుపేద విద్యార్థులు, అనాధలు చదువుకుంటున్నారని విద్యా బోధన తో పాటు వసతి సౌకర్యం కూడా ఉన్న ఈ పాఠశాల నిరంతరాయంగా నడపటానికి దాతలు సహకారం అందించాలని ఆయన కోరారు ఈ సందర్భంగా భోజనాల ప్లేట్లను వితరణగా అందజేసిన దాతలు దొమ్మేటి రవి, రాంబాబు లను ఆయన అభినందించారు వారికి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం చిన్నారులకు బిస్కెట్లను అందజేశారు దొమ్మేటి రవి కుమారుడు గౌతమ్ కృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు యువకునికి అందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో దొమ్మేటి రవి, గౌతమ్ కృష్ణ,పాఠశాల సిబ్బంది సుహాసినిదేవి, లలిత, రాధా తదితరులు పాల్గొన్నారు.

# వధువు వరుణ్ణి ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ.జనరల్ సెక్రెటరీ



**మెదక్ జిల్లా చేగుంట మండల్ శుభ తెలంగాణ :** చేగుంట మండల్ పోలంపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు కుమ్మరి యాదగిరి కుమారుడు .వరుడు హరీష్ వధువు. రేవతి .వారి. వివాహానికి హాజరైన చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ మండల్ జనరల్ సెక్రెటరీ .కొండి.శ్రీనివాస్ వదువు .వరుణ్ణి ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కరిక్రమంలో.కొండి రమేష్.. కిస్టపురం. నర్సింలు. విశాలు. పాల్గొనార్

# ఉత్తమ ఉపాధ్యాయుడు ఎన్నిక

కాకతీయ యూనివర్సిటీ వరంగల్ ప్రొ.తాళ్లపల్లి మనోహర్ కి రాష్ట్రస్థాయి ఉత్తమ టీచర్ అవార్డు రావడం పట్ల హర్షం
చరిత్ర పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ



**శుభ తెలంగాణ :** కాకతీయ యూనివర్సిటీ చరిత్ర విభాగం శాఖాధిపతి, సోషల్ సైన్సెస్ డీన్, ప్రొ.తాళ్లపల్లి మనోహర్ కి రాష్ట్ర స్థాయి ఉత్తమ టీచర్ అవార్డు రావడం పట్ల చరిత్ర పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ ఒక ప్రకటనలో హర్షం ప్రకటించింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ హ్యూమానిటీస్ భవనంలో రాష్ట్ర అధ్యక్షులు డా.పోతరవేణి తిరుపతి మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలోని చరిత్ర విభాగంలో ప్రొ.మనోహర్ గత 22 సంవత్సరాల నుండి ఒకవైపు విద్యాబోధన చేస్తూ,మరో వైపు అనేక మంది చరిత్ర విద్యార్థులను పరిశోధకులుగా తీర్చిదిద్దుతూ వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేశారు అని, అనేక పరిశోధన పత్రాలను జాతీయ,అంతర్జాతీయ సదస్సులలో సమర్పించారని,మరుగున పడిన ఉత్పత్తి కులాల చరిత్రను వెలికి తీసి గ్రంథస్థం చేశారు అని పేర్కొన్నారు. యూనివర్సిటీ స్థాయిలో ఆయన చేసిన సేవలకు తగిన గుర్తింపు లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. ఆయన వెంట డా.ఎస్.తిరుపతి,డా. వరుధిని,కె.సతీష్, డా.టి.శ్రీనివాస్,డా.ఏ. కుమారస్వామి,డా.పి. కృష్ణ,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మేరీ మిట్టీ మేరా దేశ్-స్ఫూర్తి వనం కోసం మట్టి సేకరణ



**శుభ తెలంగాణ :** మండలంలోని శామీర్పేట గ్రామంలో బీజేపీ జనగామ మండల అధ్యక్షులు బండారి తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో అజాధి కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అయిన సందర్భంగా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న అమరవీరులకు,దేశాన్ని కాపాడుతూ ప్రాణాలు కోల్పోయిన సైనికులకు,దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులందరికి ఢిల్లీలో నిర్మించే స్ఫూర్తి వనం కోసం భారత దేశంలో ప్రతీ గ్రామం నుంచి మట్టి సేకరణలో భాగంగా,మట్టి సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేరీ మిట్టీ మేరా దేశ్ లో భాగంగా అమర సైనికుల,వీరుల త్యాగాల స్ఫూర్తి వనం కోసం మట్టి సేకరణలో ప్రతి ఒక్క యువత పాల్గొని స్ఫూర్తి వనం కోసం గ్రామాల్లో మట్టి సేకరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నిమ్మల మధు ముదిరాజ్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మేకల నటరాజ్ యాదవ్,బూత్ అధ్యక్షులు నిమ్మల భాస్కర్,తెల్జీరు జితేందర్,రవి,మధు,దయాకర్,అశోక్,రాజు, రాజశేఖర్ మరియు గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు. అనంతరం రిటైర్డ్ ఆర్మీ జవాన్ ను సన్మానించడం జరిగింది.

# బి ఆర్ ఎస్ లో అసంతృప్తివల్లే బిజెపిలో చేరాను: కొత్త రామచంద్రు

- వివిధ గ్రామాల నుంచి బిజెపిలోకి చేరికలు
- ఉద్యమకారులను గుర్తించని టిఆర్ఎస్ ప్రభుత్వం
- భువనగిరి జిల్లా పై బిజెపి జెండా ఎగరడం ఖాయం



**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు ఉద్యమకారుడు కొత్త రామచంద్రు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం గూడూరు నారాయణరెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొత్త రామచంద్రు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన ఉద్యమకారులకు వలిగొండ మండల కేంద్రంలో గుర్తింపు లేదని, నిన్న గాక మొన్న వచ్చిన తెలంగాణ ద్రోహులకు పెద్దపీట వేయడం దుర్మార్గమని నాలాంటి అనేకమంది ఉద్యమకారులు మదనపడుతూ టిఆర్ఎస్ లో కొనసాగుతున్నారని తొందరలోనే వలిగొండ మండలంలోని ఉద్యమకారులందరూ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు వారు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులపై కేసులు పెట్టించి వెటకారం చేసిన ఉద్యమ ద్రోహులు నేడు బీఆర్ఎస్ పార్టీలో ముందు వరుసలో ఉండడం ఎమ్మెల్యే వారిని ప్రోత్సహించడం ఇది ఎంతవరకు సమంజసం చెప్పాలని టిఆర్ఎస్ నాయకులను డిమాండ్ చేశారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ లోని ఉద్యమకారులు బయటకు రావాలని బీఆర్ఎస్ లో న్యాయం జరగదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు భువనగిరి నియోజకవర్గంలో ఈసారి బిజెపి జెండా ఎగరడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రభాస్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా బిజెపి పార్టీలో భారీ చేరికలు



- డోర్నకల్ లో కాషాయ జెండా ఎగురవేస్తాం
- నియోజకవర్గ నాయకులు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు బానోత్ ప్రభాస్ నాయక్

**నర్సింహులపేట, శుభ తెలంగాణ :** డోర్నకల్ నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరవేస్తామని డోర్నకల్ బిజెపి ఆశావాహ అభ్యర్థి, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు బానోతు ప్రభాస్ నాయక్ అన్నారు. ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రభాస్ నాయక్ జన్మదిన వేడుకలను భాజపా నాయకులు ఘనంగా నిర్వహించారు. కురవి, చిన్నగూడూరు, నర్సింహులపేట లలో ఆయన జన్మదినోత్సవ వేడుకలకు భాజపా ముఖ్య నాయకులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలోని లాలితండకు చెందిన సుమారు 20 మంది వివిధ పార్టీల నుంచి ప్రభాస్ నాయక్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన నాయకులకు, బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రరావు పార్టీ కండువాగప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డోర్నకల్ లో బిజెపి పార్టీ బలోపేతానికి ప్రభాస్ నాయక్ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభాస్ నాయక్ ను అభినందించారు. అనంతరం ప్రభాస్ నాయక్ మాట్లాడుతూ.. డోర్నకల్ లో బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. చాలా మంది బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు బిజెపిలో చేరడానికి రెడిగా వున్నారని, కానీ సమయం వచ్చినపుడు బిజెపిలో చేరడానికి చాలామంది సిద్దంగా వున్నారన్నారు. రాజకీయ నాయకులకు భవిష్యత్ పై భరోసా బిజెపితోనే దక్కుతుందని అన్నారు. ప్రధాని మోడీ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పెంటయ్య, చిన్న గూడూరు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బోయిని యాకన్న, డోర్నకల్ మండల అధ్యక్షుడు నగేష్, కురవి మండల అధ్యక్షుడు నాగరాజు, నర్సింహులపేట మండల ప్రధాన కార్యదర్శి మైదం సురేష్, బిజెపి నాయకులు గణేష్, దేవా, వాసు, రెడ్డి, వివిధ మండలాల బీజేవైఎం కార్యకర్తలు, బీజేవైఎం నాయకులు బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో రేపు అల్పపీడనం..!

● సోమ, మంగళవారాల్లో భారీ వర్షాలు



**పల్నాడు జిల్లా శుభ తెలంగాణ :**ఉత్తర బంగాళాఖాతంలో ఆదివారం ఏర్పడనున్న ఆవర్తన ప్రభావంతో సోమవారం నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది..
దీనివల్ల రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. ఇప్పటికే ఈశాన్య బంగాళాఖాతం ప్రాంతాల్లో ఒక ఆవర్తనం కేంద్రీకృతమై ఉంది. విదర్భ నుంచి అంతర్గత కర్ణాటక వరకు ఒక ద్రోణి కొనసాగుతున్నట్లు ఐఎండీ ఒక ప్రకటనలో పేర్కొంది.
మరోవైపు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో శనివారం పలు చోట్ల భారీ వర్షాలు కురిశాయి..

# జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని

● చిలకలూరిపేట పట్టణం జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు పెంటేల బాలాజీ ఆధ్వర్యంలో జనసైనికులతో, వీర మహిళలతో,కార్యకర్తలు, అభిమానులతో, వందల మంది కార్యకర్తలు ర్యాలీ నిర్వహించడం జరిగింది. .



**చిలకలూరిపేట సెప్టెంబర్ 4 శుభ తెలంగాణ** :వివరాల్లోకెళ్తే జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు పెంటేల బాలాజీ స్వగృహం నుండి సోమవారం మధ్యాహ్నం ఎన్నార్టీ సెంటర్, రిజిస్టర్ ఆఫీస్, చౌత్రా సెంటర్, రూరల్ పోలీస్ స్టేషన్ సెంటర్, కళామందిర్ సెంటర్ మీదగా, వేలాదిమందితో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీలో భాగంగా ఎన్ ఆర్ టీ సెంటర్, జాగుపాలెం, అచ్చమ్మ బావి వీధి, వడ్డెర కాలనీ, ఊసా సుబ్బయ్య వీధి, వేజండ్ల వారి వీధి, పొన్నంవారి వీధి, కళామందిర్ సెంటర్ వాటర్ ట్యాంక్ ఎదురు మొత్తం 7 జనసేన జెండాలను ఆవిష్కరణలు చేసారు. ఈ సందర్భంగా పెంటేల బాలాజీ మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికలలో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయ్యేవరకు జనసేన పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఈ దోపిడి ప్రభుత్వాన్ని ఎప్పుడు గద్దె దించుదాం అని ఎదురుచూస్తున్నారని, బడుగు బలహీన వర్గాలు ప్రశాంతంగా సమాజంలో జీవించాలంటే రాష్ట్రంలో జనసేన పార్టీ జెండా ఎగరాలని ఆయన తెలిపారు. అలానే ఈ కార్యక్రమం విజయవంతం చేయటానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి బాలాజి ధన్యవాదములు తెలియచేసారు, ముఖ్య అతిధిలుగా విచ్చేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి కన్నా రజని మాట్లాడుతూ ప్రభుత్వం కేవలం అవినీతి పరులకె అభివృద్ధి చేస్తున్నదని, రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని చరిత్రలో నిలబెట్టిందని, వైస్సార్సీపీ 151 మంది ఎమ్ ఎల్ ఏ లు ఉన్నా రేపు జరిగే ఎన్నికలలో మీకు ఏ ఒక్క ఎమ్ ఎల్ ఏ కూడా నీతో ఉండరని విమర్శలు చేసారు, జిల్లా కార్యదర్శి నిశ్శంకర శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన విజయం కోసం మేము ఎంత దూరం అయినా వెళ్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా రాష్ట్ర అధికార ప్రతినిధి కన్నా రజని, ఉమ్మడి జిల్లా కార్యదర్శి నిశ్శంకర శ్రీనివాసరావు, జనసైనికులు, వీర మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సామూహిక పండుగల నిర్వహణ ద్వారానే ఐక్యత సాధించగలుగుతాం - స్వామి పరిపూర్ణ సిద్ధానంద

**ఒంగోలు శుభ తెలంగాణ :**స్థానిక విశ్వ హిందు పరిషత్ కార్యాలయంలో ఒంగోలు శ్రీ గణేష్ ఉత్సవ సమితి ఏర్పాటు ఆదివారం ఘనంగా జరిగినది. ఒంగోలు శ్రీ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులుగా సోమ సుబ్బారావు, కార్యదర్శిగా ఈమని బలరాం, కోశాధికారిగా ఇనమనమెళ్లూరి సీతారామయ్య లు బాధ్యతలు స్వీకరించారు.
సమావేశమునకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన అచలానంద ఆశ్రమ నిర్వాహకులు పరిపూర్ణ సిద్ధానంద స్వామి మాట్లాడుతూ సమాజంలో ఐక్యత సామూహికముగా పండుగల నిర్వహణ ద్వారానే వస్తుందని, ఇట్టి నిర్మాణాత్మకమైన కార్యాచరణ ద్వారా బలోపేతం అవుతామని, రానున్న భాద్రపద చవితి నాడు వాడవాడలా వినాయక చవితి పండుగను నిర్వహించే కమిటీలను, బాలభక్త సమాజాలను కలుపుకొని అత్యంత ఘనంగా కార్యక్రమాలు నిర్వహించాలని అనుగ్రహభాషణ చేశారు. గణేష్ ఉత్సవ సమితి పతాకాలను, పోస్టర్లను ఆవిష్కరించారు.లింగంగుంట గ్రామ పురోహితులు వ్యామజాల ప్రసన్నకుమార్ శర్మ మాట్లాడుతూ ఒంగోలు నగరంలో భాగ్యనగరం తరహాలో శ్రీ గణేష్ ఉత్సవ సమితిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సమితి ద్వారా నగరంలోని ప్రతి మండపానికి సహకారం అందిస్తూ అన్ని మండపాలు ఒకే త్రాటిపై ఉండేలా సమితి సభ్యులు కృషి చేయాలన్నారు. ఉత్సవ సమితి అధ్యక్షులు సోమ సుబ్బారావు మాట్లాడుతూ హైందవ ధర్మం సమాజంలోని హిందువులందరూ ఒక మాట పై ఉన్నప్పుడు మాత్రమే బలీయమవుతుందని, అందుకనే స్వాతంత్ర్య సమరంలో హిందువుల ఐక్యత ఏర్పడటానికి బాలగంగాధర తిలక్ వినాయక మండపాలను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. కనుక నగరంలోని ప్రతి వీధి, కాలనీ లలో ఏర్పాటు చేసే వినాయక మండప కమిటీ సభ్యులు అందరూ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ లో సభ్యులై అత్యంత వైభవోపేతంగా శ్రీ వినాయక చవితి పండుగను జరుపుకుందామని పిలుపునిచ్చారు.

**అనంతరం నగరంలో గణేష్ పతాకాలను చేపట్టి శోభాయాత్ర నిర్వహించారు.**

ఈ సమావేశంలో సమితి గౌరవ అధ్యక్షులు తూనుగుంట మల్లికార్జునరావు, గౌరవ సలహాదారు వ్యామిజాల ప్రసన్న కుమార్ శర్మ, అధ్యక్షులు సోమ సుబ్బారావు, ఉపాధ్యక్షులు తానికొండ సురేష్ యాదవ్, కార్యదర్శి ఈమని బలరాం, సహకార్యదర్శి నేరెళ్ల శ్రీనివాసరావు, కోశాధికారి ఇనమనమెళ్లూరి సీతారామయ్య, కార్యవర్గ సభ్యులు మఠంపల్లి వెంకట దుర్గా ఆదిశేషు, తోటకూర సుధాకర్, గడ్డం శ్రీనివాసరావు, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, గుర్రం రంగనాథ్, వెన్నెల సుబ్బారావు లు పాల్గొన్నారు. మరియు కార్పొరేషన్ లోని పలు డివిజన్లలోని వినాయక మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో వైయస్సార్ చెరగని ముద్ర.



## మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

**శుభ తెలంగాణ : కనిగిరి సెప్టెంబర్03:**మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణించి 14 సంవత్సరాలు గడిచిన నేటికీ పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైసీపీ నాయకులు కదిరి బాబురావు అన్నారు. అమెరికాలోని జార్జియా రాష్ట్రం జాన్ క్రీక్ నందు ఎన్నారైలు ఏర్పాటు చేసిన మహానేత మాజీ సీఎం దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తన పాదయాత్ర ద్వారా ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని పేదల అభ్యున్నతి కోసం ఆరోగ్యశ్రీ ,ఉచిత విద్యుత్, రైతుల రుణాలు మాఫీ, ఫీజు రియంబర్స్ మెంట్,108 అంబులెన్స్ ,ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు ,జలయజ్ఞం ద్వారా అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్మాణాలు చేపట్టిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. తండ్రి ఆశయాలను పుణికి పుచ్చుకున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమం కోసం అమ్మ ఒడి ,వైయస్సార్ చేయూత, కాపు నేస్తం, విద్యా దీవెన, వసతి దీవెన, వైయస్సార్ ఆసరా,రైతు భరోసా,సున్నా వడ్డీ వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రజల బాగోగుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జగన్మోహన్ రెడ్డి గారికి ఎన్.ఆర్ ఐ.లు అండగ నిలబడాలని పిలుపునిచ్చారు.అట్లాంటాలో జరుగుతున్న ఆప్టా మహాసభలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కు ఆప్టా ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉత్తర అమెరికా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి పి రత్నాకర్,రక్షిత ఫార్మా కంపెనీ అధినేత చందన రామేశ్వర రావు, ఆప్టా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రహామత్ నగర్ లో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ పై ఇంటి ఇంటికీ ప్రచారం

**శుభ తెలంగాణ :** చిలకలూరిపేట :మాజీ మంత్రి, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు పత్తిపాటి పుల్లారావు గారి ఆదేశాల మేరకు పట్టణంలోని 14వ వార్డు రహమాత్ నగర్ లో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ పై ఇంటి ఇంటికీ టిడిపి నాయకులు వార్డు అధ్యక్షులు బీడింగ్ కరీముల్లా మాజీ కౌన్సిలర్ సాయిబాబా, బూత్ కన్వీనర్ బాజీ దాసరి సాధికార సమితి రాష్ట్ర నాయకులు తుపాకుల అప్పారావు బూత్ కన్వీనర్ నాగూర్ షరీఫ్, షేక్ బషీరున్,ప్రచారం చేశారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, క్లస్టర్ ఇంచార్జి



పఠాన్ సమద్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్మోహన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, టిడిపి నాయకులు షేక్ అజారుద్దీన్ ,కరీముల్లా ,మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు

# వివాహవేడుకలలో పాల్గొని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు విడుదల రజిని



**నిచిలకలూరిపేట శుభ తెలంగాణ** :నాదెండ్ల మండలం సాతులూరు గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ బండారు వరప్రతాప్ గారి కుమారుడు వివాహవేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు శ్రీమతి విడదల రజిని గారు

# డాక్టర్ షేక్ ఖాజావలి( భాషా ) వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

**శుభ తెలంగాణ :కనిగిరి సెప్టెంబర్03:**డాక్టర్ షేక్ ఖాజావలి( భాషా ) మూడవ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయనకు ఘన నివాళి అర్పించారు.వారు చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన జ్ఞాపకార్థం వారి కుమారుడు ఖాజా హుస్సేన్ మనవళ్లు సమీర్ హుస్సేన్,తన్వీర్ అల్లుళ్ళు మస్తాన్ షరీఫ్, ఖాజా వలి కనిగిరి పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భముగా మొక్కలు నాటడం, ఏపీ మోడల్ స్కూల్ 31 మంది విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు పంపిణీ, మజ్జిగ పంపిణీ,స్థానిక మదరసా లోని బాలలకు,వాసవి వృద్ధాశ్రమములో వృద్ధులకు భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి ప్రాంతంలో మా బావ డాక్టర్ షేక్ ఖాజావలి(బాషా)గ్రామీణ వైద్యులుగా ఎంతో మందికి వైద్య సేవలు అందించారని,కరోనా కష్టకాలంలో కూడా నిరుపేదలకు పేద కళాకారులకు అన్నదానము, నిత్యవసర వస్తువులు పంపిణీ చేసారని వారి సేవలను కొనియాడారు. వారి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు చేస్తున్న సేవలు



అభినందనీయం అని అన్నారు.కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కళాకారులు, కనిగిరి మున్సిపాలిటీ కో ఆప్షన్ మెంబెర్ గూడూరి లింకన్,బొట్టు శ్రీను, ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ చెన్నారావు,మోడల్ స్కూల్ సిబ్బంది రవి,మదర్ సేవా సమితి అధ్యక్షులు నాయబ్ రసూల్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు రమేష్ బాబు,కోలా యోహాను,అబ్దుల్ జలీల్ అభిబ్, షరీఫుద్దిన్, షాహిద్, ఖాజా రసూల్,సోహైల్(బన్నీ ),అబ్దుల్, రాజకుమార్,చిన్ని గారి కొండలు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించాలి

ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి



**కనిగిరి సెప్టెంబర్03 శుభ తెలంగాణ :**ప్రకాశం జిల్లా అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏనుకబడిన జిల్లాగా గుర్తించి పదివేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ అనీఫ్ అన్నారు మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగినటువంటి కార్మిక సంఘాల సమావేశంలో పాల్గొన్న వీరు మాట్లాడుతూ ఈ సీజన్లో వేయాల్సిన వ్యవసాయ పంటలు పశ్చిమ ప్రకాశంలో ఎక్కడ పంట చేసిన పరిస్థితి లేదని రెండవ సీజన్ ప్రారంభం దశలో కూడా సరైన వర్షపాతం లేక దుక్కులు కూడా దున్న లేనటువంటి పరిస్థితి వచ్చిందని ఈ సంవత్సరం పంటలు వేయటంలో ప్రకృతి సహకరించకపోవడంతోటి రైతులు భూములు పడగ ఉన్నాయన్నారు త్రాగునీరు సాగునీరు తీవ్ర సమస్యగా మారిందని గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి ఎక్కడ కనబడటం లేదని అంతర్గత రోడ్లతోపాటు మండల కేంద్రాలకు పట్టణ ప్రాంతాలకు ఉన్నటువంటి ఆర్ అండ్ బి రోడ్లు పూర్తిగా ధ్వసమైనాయని ఇలాంటి పరిస్థితుల్లో జిల్లా అభివృద్ధి కోసం పాలకులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు గ్రామాల గ్రామాలు వలసలు పోతున్నాయని వలసల నివారణలో ప్రభుత్వ జోక్యం తగిన స్థాయిలో లేదని ఉపాధి కల్పించి పరిశ్రమలు ఏర్పాటు చేసి ఈ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచాల్సిన బాధ్యతను ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు ఫ్లోరిన్ ప్రాబ్లం వల్ల కిడ్నీ వ్యాధిగ్రస్తులు రోజురోజుకు పెరుగుతున్నారని డయాలసిస్ సెంటర్లు సరైన సౌకర్యం లేకపోవడం ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతున్నాయి అన్నారు ఉద్యోగ కార్మికులు కనీస వేతనాలకు నోచుకోవట్లేదని రాజకీయ వేధింపులు అధికారుల పని ఒత్తిడి తో మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని చాకిరికి తగినటువంటి వేతనం రాకపోవడంతో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు అసంఘటిత రంగ కార్మికులు సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని పట్టణ ప్రాంతాలకు వలసలు నిత్యం కొనసాగుతున్నాయన్నారు కేంద్రంలో ఉన్నటువంటి మతోన్మాద బిజెపి ప్రభుత్వం తన మత విధానాన్ని విస్తరించాలని ఆలోచన తప్ప దేశ అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధిలకు సహాయ పడటం లేదన్నారు ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీని ఇవ్వటంలో విభజన హామీలు అమలు చేయడంలో ఆంధ్ర రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని కేంద్రం చేసే దుర్మార్గాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని రాష్ట్రంలో ఉన్నటువంటి వైసీపీ టీడీపీ జనసేన పార్టీలు సైతం బిజెపి చేసే మతతత్వ విధానాలకు పరోక్షంగా సహకరిస్తున్నాయని విమర్శించారు జిల్లా కమిటీ సభ్యులు బి.రఘురాములు మాట్లాడుతూ దేశంలో సంస్కరణలు అమలు జరగటం వలన ప్రజల జీవితాలు చిన్నబిన్నమైనాయి అన్నారు శ్రమ దోపిడీ సంస్కరణలు యొక్క ఘనత నూతన ఆర్థిక విధానాలు తెచ్చినటువంటి వే అన్నారు పెట్టుబడిదారులు విధానాలకు వ్యతిరేకంగా పోరాడకుండా సామాన్య మానవుడి జీవితం సజావుగా సాగదు అన్నారు ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు చింతకుంట్ల ఏసు నాగూరు ప్రభాకర్ మంగయ్య రూతమ్మ లక్ష్మీదేవి అంకాలమ్మ ఎలిజిబెత్ రాణి ఏబు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com